# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

శుక్రవారం 02, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు




## ఆదివాసీల సాంప్రదాయాలపై పరిశోధన

16వ పేజీలో...

## ఇక పల్లెల్లో.. ప్రత్యేక పాలన

2 లో..

కొత్తగూడెం, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:

పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం గురువారంతో ముగిసింది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహించే అవకాశం లేకపోవడంతో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో పల్లెల్లో పాలన అందించనున్నారు. సర్పంచుల పదవీకాలం ముగియగా అన్ని గ్రామపంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించారు. మండల కేంద్రాలు, మేజర్ గ్రామ పంచాయతీలకు తహశీల్దార్లు, ఎంపిడివోలు, వ్యవసాయాధికారులు, పశువైద్యాధికారులు, నాయబ్ తహశీల్దార్, ఎంపివోలను ప్రత్యేకాధికారులుగా నియమించగా మిగతా గ్రామ పంచాయతీలకు వివిధ ఇంజనీరింగ్ విభాగాల అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించారు. ప్రభుత్వ ఆదేశం మేరకు గ్రామపంచాయతీల కార్యదర్శులు బుధవారమే సర్పంచులు, ఉపసర్పంచులు డిజిటల్ కీలు స్వాధీనం చేసుకున్నారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన రికార్డులన్నింటినీ తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. ప్రత్యేకాధికారులుగా నియమితులైన వారికి శుక్రవారం ఉదయం బాధ్యతలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వం అదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఎంపిడివోలు, ఎంపివోలకు ప్రత్యేకపాలనపై ఉన్నతాధికారులు దిశా నిర్ధేశం చేశారు.

### బిల్లుల పెండింగులపై ఆందోళన..

ఐదేళ్ళ క్రితం సర్పంచులుగా గెలుపొందిన వారు మొదట్లో ఉత్సాహంగా ఉన్నప్పటికి ప్రభుత్వం సరిగ్గా నిధులు విడుదల చేయకపోవడం, చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో అనేక మంది సర్పంచులు అప్పులపాలయ్యారు. పదవీకాలం ముగిసేలోపు బిల్లులు

**గురువారంతో ముగిసిన పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం**






## కమ్యునిస్టు పార్టీతో మిత్రబంధాన్ని కొనసాగిస్తాం

ప్రభాతవార్త ఖమ్మం, ఫిబ్రవరి 01:

రాష్ట్రంలో కమ్యునిస్టు పార్టీతో మిత్రబంధాన్ని కొనసాగిస్తామని రానున్న పార్లమెంట్ అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి పనిచేస్తామని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఖమ్మం నగరంలోని జిల్లా సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లిడుతూ సిపిఐ పార్టీతో కేవలం కొత్తగూడెం శాసనసభ ఎన్నికల్లో మాత్రమే పరిమితం కాదని ముమ్మందు పొత్తు కొనసాగుతుందన్నారు. ఈ అనుబంధం నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తు ముందుకు వెళ్తామని గత నవంబరులో జరిగిన

- అసెంబ్లీ ఎన్నికల్లో విశాల దృక్పదంతో సహకరించారు
- నా గెలుపులో సిపిఐ పాత్ర ప్రశంసనీయం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

16వ పేజీలో...



## మున్సిపల్ కమిషనరేట్‌లో ఆపరేటర్‌ల సమావేశం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

కమిషనర్ గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్ఐల, బిల్ కలెక్టర్, సిస్టమ్ ఆపరేటర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో 58 జీవో సంబంధించి ఇల్లు ఉండి ఇంటి నెంబర్‌లేని

### కేంద్ర బడ్జెట్ ఏ వర్గాన్నీ..

## సంతృప్తి పరచలేదు

- మొత్తం రూ.47 కోట్ల 66 లక్షల బడ్జెట్
- నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం రాజకీయ ప్రసంగాన్ని తలపించింది
- ఆశలు రేకెత్తించే బడ్జెట్ పెడుతారనుకుంటే, గతంలో లాగే నిరాశల్లోకి నెట్టేసే బడ్జెట్ పెట్టారు
- ఒక్క కొత్త సంక్షేమ పథకం గురించి కూడా బడ్జెట్‌లో ప్రస్తావన చేయలేదు
- ఇది పూర్తిగా ఎన్నికల బడ్జెట్
- కేంద్ర మధ్యంతర బడ్జెట్‌పై ఎంపీ నామా

ప్రభాతవార్త, ఖమ్మం:

కేంద్ర ఆర్ధిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రసంగం అంతా గొప్పలు చెప్పుకునే విధంగా ఉందని, బడ్జెట్ దేశంలో ఏ వర్గాన్ని కూడా సంతృప్తి పరచలేకపోయిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, ఖమ్మం ఎంపి



2 లో..

# ఇక పల్లెల్లో ప్రత్యేక పాలన

(మొదటి పేజీ తరువాయి..)

వస్తాయని ఆరు నెలలుగాఎదురు చూసిన సర్పంచులకు నిరాశే మిగిలింది. గత అయిదేళ్ళలో పల్లెల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. డంపింగ్ యార్డులు, సిసిరోడ్లు, సెగ్రిగేషన్ షెడ్లు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాల నిర్మాణాలకు ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చింది. పల్లె ప్రగతిలో పల్లెప్రకృతివనాలు మొక్కలు కొనుగోలు చేసినాటారు. కొన్ని గ్రామాల్లో పారిశుధ్యం, సిమెంట్ రహదారులు, మురుగు కాలువలు మరమ్మతులు, మొరం పసుంది సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. దీనికితోడు ప్రత్యేక అభివృద్ధి నిధులు, డిఎంఎఫ్‌టి, ఉపాధిహామీ కింద చేసిన సిసి రోడ్ల బిల్లులు గత కొన్ని నెలలుగా రావడం లేదు. ప్రధానంగా పారిశుద్ధ్య సిబ్బంది వేతనాలు కొన్ని నెలలుగా సక్రమంగా చెల్లించడం లేదు. ప్రభుత్వం అడపా దడపా విడుదల చేసే నిధులను అధికారులు ముందుగానే విద్యుత్ బిల్లులు, సిబ్బంది వేతనాలు, ట్రాక్టర్ నెలసరి వాయిదాలు చెల్లించడంతో దాదాపు సగం గ్రామ పంచాయతీలకు నాయాపైసా మిగలడం లేదు. పెద్ద గ్రామ పంచాయతీల్లో కనీసం తమ పదవీకాలం ఆరు నెలలు పొడగిస్తే బిల్లులు వస్తాయన్నా ఆశలో ఉండగా ప్రత్యేకాధికారులకు నియమించడంతో అవకాశం లేకుండా పోయింది.

**సమస్యలు పరిష్కారమయ్యేనా....!**

పల్లెల్లో పారిశుద్ధ్యం పనులు, వీధి దీపాలు, త్రాగునీటి సరఫరా వంటివి నిత్యం ప్రజలు ఎదుర్కొనే సమస్యలను సర్పంచులు,కార్యదర్శుల సహకారంతో వీటిని ఎప్పటికప్పుడు పరిష్కరించారు. ప్రత్యేకాధికారుల పాలనలో అధికారితో పాటు కార్యదర్శి ఆమోదంతో అవసరమైన పనులు చేయాల్సి ఉంటుంది. స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులకు ఒకటికి రెండు సార్లు చెబితేనే సమస్యలు పరిష్కారమయ్యేవని, ఇతర ప్రాంతాల్లో ఉండే అధికారుల పాలనలో పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఇక మాజీలే....**

అయిదేళ్ళు ప్రజలతో మమేకమై అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించిన సర్పంచులు మాజీలుగా మారనున్నారు. తాజా మాజీలుగా మారనున్న సర్పంచులకు పర్సన్ ఇంచార్జి బాధ్యతలు అప్పజెప్పాలని ప్రభుత్వానికి విన్నవించినా ప్రత్యేక పాలనవైపు మొగ్గుచూపింది.

ఎన్నో సమస్యలు, గ్రామ ప్రజల పంచాయతీలతో బిజి బిజీగా అయిదేళ్ళు ప్రజల మధ్య ఉంటూ పరిపాలన చేసిన సర్పంచుల పదవీకాలం ముగిసింది. ఓ వైపు ప్రశంసలు, మరోవైపు చీత్కారాలతో వారు కుటుంబాలతో గడిపిన రోజుల తక్కువేనని చెప్పొచ్చు. పించన్ రాకున్న వీధి దీపం వెలగకపోయినా, మురుగుకాలువ నిర్వహణ సరిగా లేకున్నా రహదారులు అధ్వానంగా ఉన్నా వెంటనే గుర్తొచ్చేది సర్పంచే పంచాయతీలలో అశించినంత నిధులు లేకపోవడంతో కొంత నిరాశలో ఉండిపోయారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి విద్యుత్ బకాయిలు చెల్లించడంతో అభివృద్ధికి ఆటంకం ఏర్పడింది.

ఇతర పార్టీల మద్దతుతో గెలుపొందిన చాలా మంది సర్పంచులు అధికార పార్టీ తీర్థం పుచ్చుకున్నా ఆశించిన మేరకు పనులు జరగకపోవడంతో కొంత నిరాశ, నిస్పృహలకు లోనయ్యారు. ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో సిసి రహదారుల నిర్మాణాలు పూర్తిచేయించిన కొంత మంది సర్పంచులకు బిల్లులు రాక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించేలా చూడాలని కోరుతున్నారు.

# కేంద్ర బడ్జెట్ ఏ వర్గాన్నీ సంతృప్తి పరచలేదు

(మొదటి పేజీ తరువాయి..)

నామ నాగేశ్వరరావు, లోక్ సభ బిఆర్ఎస్ నేత కేకే పేర్కొన్నారు. గురువారం నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ దానిపై ప్రసంగం అంశాలపై ఆయన స్పందించారు. దేశంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పతాక స్థాయికి చేరుకున్నాయని, నియంత్రణ చేసే దిశగా బడ్జెట్‌లో ఎలాంటి ప్రస్తావన లేదని అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరిచే ప్రణాళిక లేదని, ఉద్యోగాల ప్రస్తావన లేదని, రైతులు, వ్యవసాయంకు ఉపయోగపడే విషయాలు ఏవి లేవని నామ పేర్కొన్నారు. మధ్యంతర బడ్జెట్‌లో సామాన్యులకు, ఉద్యోగులకు ఎలాంటి ఊరట లేదని, పన్నుల విషం ఎలాంటి మార్పు లేదని చెప్పి అన్ని వర్గాల వారిని నిరాశపరిచారని ఆయన అభిప్రాయపడ్డారు. ఆదాయ పన్ను సంబంధించి స్టాండర్డ్ డిడక్షన్ సవరణ లేదని, ద్రవ్యోల్బనం పెరుగుదలకు అనుగుణంగా సవరణ చేస్తారని, 5 ఏళ్ల నుండి ఉద్యోగులు ఎదురు చూస్తున్నారని, ఈసారి కూడా వారికి తీవ్ర నిరాశే ఎదురైందని అన్నారు. గత పది ఏళ్లల్లో ప్రత్యక్ష పనులు రాబడి మూడింతలు అయినట్లు స్వయంగా నిర్మల సీతారామన్ చెప్పారని, అలా వచ్చిన రాబడిని పేదల సంక్షేమం కోసం ఖర్చు చేసేందుకు మోడీ ప్రభుత్వం సుముఖంగా లేనట్టు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. పిఎం కిసాన్ సాయం పెంచుతారని రైతులు అనుకున్నారు. 5 ఏళ్ల క్రితం 2019 మధ్యంతర బడ్జెట్లకు మొదలు పెట్టారు. అప్పటి నుండి 6 వేలు మాత్రమే ఇస్తున్నారు. రైతు ఖర్చులు పెరిగాయి. పెట్టుబడి పెరిగింది. పెంచుతారని అనుకుంటే రైతులకు నిరాశే ఎదురైందన్నారు. 2022-23 నాటికి రైతుల ఆదాయం డబుల్ చేస్తామని చెప్పారు. దానికి సంబంధించి ఒక్క మాట కూడా ప్రస్తావించకపోవడం శోచనీయం అన్నారు. వ్యవసాయ రంగానికి తక్కువ కేటాయింపులు చేసి రైతులకు మొండి చేయి చేశారన్నారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, సామన్యుడిపై భారం తగ్గించే ప్రయత్నం చేయలేదని పేర్కొన్నారు. నల్లధనాన్ని వెనక్కి తెచ్చే అంశంపై ప్రస్తావించలేదని ఆయన అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద అందించే కవరేజ్ 10 లక్షలకు, పెంచుతామన్న వాగ్దానం అమలుకు నోచుకోలేదు అన్నారు. ఎప్పటిలాగే తెలంగాణకు మరోసారి మొండి చేయి చూపారు. విభజన హామీల అమలు, హక్కుగా రావాల్సిన నిధుల గురించి ఎక్కడా ప్రస్తావన లేదు. మొత్తంగా ఎన్నికల వేళ ప్రచారం చేసుకునేందుకు బడ్జెట్ ప్రసంగాన్ని వాడుకున్నారు తప్ప, దేశ ప్రజల భవిష్యత్తుకు ఎలాంటి భరోసా ఇవ్వలేదని వారు అభిప్రాయపడ్డారు.

# సమస్యల సాధనకు ఉద్యమిద్దాం

**-జర్నలిస్టుల సమస్యల పరిష్కార ఐక్యత సమావేశం పిలుపు**



ప్రభాతవార్త- బాలసముద్రం: జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టులందరు కలిసి ఉద్యమించాల్సిన అవసరం ఉందని జర్నలిస్టుల సమస్యల పరిష్కార ఐక్యత సమావేశం అభిప్రాయ పడిందని... తమ సమస్యల సాధన కోసం జర్నలిస్టులందరు కలిసికట్టుగా ఉద్య మించా ల్సిన అవసరం ఉందని సీనియర్ జర్న లిస్టు నాంపల్లి నంబూద్రిపాద్ అన్నారు. గురు వారం జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉద్యమిద్దాం అనే నినాదంతో హన్మకొండలోని తోటాస్ బ్యాంకెట్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో జర్నలిస్టులు అధి సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామిని ఇప్పటి వరకు నెరవేర్చలేదన్నారు. గత పాలకవర్గం ప్రెస్‌క్లబ్ ధనాన్ని దుర్వినియోగం చేసిందని ఆరోపణలు చేసిన ప్రస్తుతం పాలకవర్గం ఆ డబ్బులను రాబ ట్టడంలో విఫలం అయిందన్నారు. జర్న లిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవే ర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు వేణుమాధవ్, చెన్నరామకృష్ణ, టి.వి. రాజుగౌడ్, తక్కళ్లపెల్లి శ్రీనివాస్, ఎండి శంషొద్దీన్, శివశంకర్, జర్నలిస్టులు, లక్ష్మీ నారాయణ, ఎంఎస్‌రావు, గద్దం రాజేందర్, నమిడ్ల ప్రమోద్, దురిశెట్టి మధుకర్, తదితర జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**అడహక్ కమిటీ ఏర్పాటు.....**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టుల ఆధ్వర్యంలో జర్నలిస్ట్ పోరాట ఐక్య వేదిక ఆవిర్భావించింది. వేదిక అడహక్ కమిటీ ఏర్పాటు చేశారు. జర్నలిస్టు పోరాట ఐక్యవేదిక కన్వీనర్‌గా నాంపల్లి నంబూద్రి, సభ్యులుగా చెన్న రామకృష్ణ, నూటెంకి ప్రభాకర్, సయ్యద్ ముగ్దుమ్, సిరిపురం తిరుపతిరెడ్డి, అనంతుల రమేష్, ఎండి శంషొద్దీన్, శివశంకర్, లక్ష్మీ నారాయణ, బూజుగుండ్ల శ్రీనివాస్, ముఖ్య సలహా దారుడిగా టి.విరాజుగౌడ్‌ను ఎన్ను కున్నారు.

## కమ్యునిస్టు పార్టీతో మిత్రబంధాన్ని కొనసాగిస్తాం

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్నికల్లో నా గెలుపుకోసం సిపిఐ పాత్ర ప్రశంసనీయమని గుర్తుచేశారు. ఈ మేరకుకష్టపడి పనిచేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలపడానికి తానే స్వయంగా జిల్లా సిపిఐ కార్యాలయానికి రావడం జరిగిందని పేరుపేరునా వారందరికీ రుణపడి ఉంటానని అన్నారు. కేవలం సిపిఐ త్యాగాన్ని ఎప్పటికి మర్చిపోమని నిరంకుశ పాలనను అంతం చేయడానికి పొత్తుల్లో భాగంగా సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం ఇందుకు నిదర్శనమన్నారు. తన పరిధిలో ప్రతి సిపిఐ కార్యకర్తకు తప్పకుండా న్యాయం చేస్తానని కొన్ని సందర్భాల్లో మేలు చేయకపోయినా ఎట్టి పరిస్థితిలోనూ కీడు చేయబోనని హామీ ఇచ్చారు. ఆ పార్టీ కార్యకర్తలు చూపిన ఆత్మీయతను నిలబెట్టుకుంటానని సమావేశంలో ప్రకటించిన మంత్రి పొంగులేటిని సిపిఐ కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా సిపిఐ కార్యదర్శి కోడి ప్రసాద్, జాతీయ కమిటీ సభ్యులు భాగం హేమంతరావు, కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, మహ్మద్ జావీద్ కాంగ్రెస్ నాయకులు తుళ్ళూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్, చావా శివరామకృష్ణ, పుచ్చకాయల కమలాకర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షీతో ఆత్మీయ కలయిక

**- రాజదాని తరలివెళ్లిన మండల కాంగ్రెస్ నేతలు**

**- రేణుకాచౌదరి ఇంట్లో సమావేశం**



**రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 01:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జ్ శ్రీమతి దీపాదాస్‌మున్షీ తో గురువారం రఘునాథపాలెం మండల కాంగ్రెస్ కమిటి నాయకులతో కూడిన ప్రతినిధి బృందం ఆత్మీయ కలయిక లో భాగంగా ఆమెను పూలబొకేలతో అభినందించారు. హైదారాబాద్ లోని కేంద్ర మాజీమంత్రి గారపాటి రేణుకాచౌదరి ఇంట్లో జరిగిన మర్యాద పూర్వక సమావేశంలో పలు అంశాలు చర్చించారు. రానున్న ఖమ్మం పార్లమెంట్ స్థానానికి జరిగే ఎన్నికల్లో భాగంగా ఇన్‌చార్జ్‌ని స్వయంగా కలిసి కార్యకర్తల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని సరైన అభ్యర్థిని ఎంపిక చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎయంసి ఛైర్మన్ మానుకొండ రాధాకిశోర్, నాయకులు బండి నాగేశ్వరరావు, వాంకుడోతు దీపక్‌నాయక్, దుంపటి నగేష్, అరివికట్ల ప్రేమ్‌కుమార్, పత్తి శ్రీనివాసరావు, మహ్మద్ ముస్తాఫా, అరివికట్ల సురేందర్, అర్వపల్లి వెంకటేశ్వర్లు, దొంతిబోయిన శ్రీనివాసరావు, గుర్రం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## జాతీయ హోమియో సెమినార్‌ను విజయవంతం చేయాలి

**డాక్టర్ పావుశెట్టి శ్రీధర్‌కరపత్రం ఆవిష్కరణ**

ప్రభాతవార్త సుబేదారి : జాతీయ హోమియో సెమి నార్‌ను విజయ వంతం చేయా లని ఇండి యన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియో పతిక్ ఫిజిషి యన్స్ (ఐఐహెచ్‌పి) తెలంగాణ ఉపా ధ్యక్షుడు డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ పిలుపు నిచ్చారు. జాతీయ హోమి యో సెమినార్‌ను కరపత్రాన్ని గురువారం హనుమకొండలో ఆవిష్క రించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పావుశెట్టి శ్రీధర్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదారాబాద్ పంజాగుట్ట శ్రీనగర్ కాలనీ లోని సత్యసాయి నిగమంలో ఈ నెల10,11 వ తేదీల్లో ఐఐహెచ్‌పి తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో హోమియోపతి జాతీయ సెమినార్‌ను నిర్వహి స్తున్నట్లు తెలిపారు. హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బీమగాని లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లాలో హోమియోపతి డాక్టర్లు హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిలా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.రాంబాబు, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పి. కమల్‌కిషోర్ పాల్గొన్నారు.

## రేషన్‌బియ్యం లోడును పట్టుకున్న పోలీసులు



*పాల్వంచ క్రైం, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:*
రేషన్‌బియ్యం లోడుతో వెళ్తున్న లారీని పాల్వంచ పోలీసులు పట్టుకున్నారు. పాల్వంచ సీఐ వినయ్‌కుమార్ ఆదేశాల మేరకు పట్టణ 2వ ఎస్సై రాఘవేందర్‌రావు ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు నిర్వహించారు. దమ్మపేట రోడ్డులో పుల్లల సత్యం కాటా వద్ద ఉన్న లారీని పట్టుకున్నారు. భద్రాచలం నుంచి కృష్ణాజిల్లా నందిగామకు అక్రమంగా తరలిస్తున్న సుమారు 15 టన్నుల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు సమాచారంతో పట్టుకున్నారు. ఈ దాడిలో లారీని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. పట్టుకున్న బియ్యం రేషన్ బియ్యమా కాదా అని ల్యాబ్‌కు పంపించడం జరిగిందని, రిపోర్టు వచ్చిన తర్వాత యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## వ్యవసాయ బావిలోకి దూసుకుపోయిన కూలీల ఆటో



*ముదిగొండ,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :*
ముదిగొండ మండలంలోని గంధసిరి గ్రామానికి కోదాడ మండలం గొండ్రియాల గ్రామానికి చెందిన కూలీలు మిర్చి తోటలు కోయటానికి గంధసిరి వస్తున్నారు. పని ముగించుకొని ఇంటికి వెళ్ళే సమయంలో ఆటో డ్రైవర్ రోడ్డు ప్రక్కనే ఉన్నటువంటి వ్యవసాయ బావి ప్రక్కన ఆటో ఆపుకొని ఉంచాడు. కూలీలు పని అనంతరం ఆటోలో కూర్చోగా ఆటో డ్రైవర్ ఆటో స్టార్ట్ చేసేందుకు ఆటో వెనుక నుండి తాడును లాగాడు. గేర్‌లో ఉన్నటువంటి ఆటో స్టార్ట్ అయ్యి పక్కనే ఉన్నటువంటి వ్యవసాయ బావిలోకి దూసుకెళ్ళింది. వెంటనే స్థానికులు కుక్కల పకీర్గగౌడ్ బావిలో ఉన్నటువంటి 8మంది ప్రాణాలను కాపాడాడు. దీనితో ఎటువంటి ప్రాణనష్టం జరగపోవడంతో అందరూ ఊరిపిపీల్చుకున్నారు. ఈ సందర్భంగా కుక్కల ఫకీర్‌గౌడ్‌ను పలువురు ప్రశంసించారు.

## కురవి సర్పంచ్‌కి ఘనంగా వీడ్కోలు

*కురవి,ఫిబ్రవరి1,ప్రభాతవార్త*
రాష్ట్రంలో సర్పంచ్‌ల పదవీకాలం పూర్తి అయినందున గురువారం మండలంలోని కురవి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహారావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో సర్పంచ్‌తోపాటు వార్డు సభ్యులు, సిబ్బందిని సన్మానించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి దివాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పూర్వ తహశీల్దారు పాల్గొనగా కోఆప్షన్ సభ్యుడు బాదే నాగయ్య మాట్లాడుతూ కురవి గ్రామ సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహారావు 10సంవత్సరాలలో చేయాల్సిన పనిని ఐదు సంవత్సరాలలో పూర్తి చేసి ప్రజల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సునీల్‌రెడ్డి, వార్డు సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, ఉపసర్పంచ్ సంగెం భరత్, వెంకన్న, వినోద, కాళేశ్వరి, అరుణ, ఉమ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమనగల్ గ్రామ పాలక వర్గానికి వీడ్కోలు

*మహబూబాబాద్,ఫిబ్రవరి1,ప్రభాతవార్త*
రాష్ట్రంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల పదవీకాలం పూర్తి అయిన సందర్భంగా గురు వారం మండల ంలోని అమనగల్ గ్రామానికి చెందిన సర్పంచ్ పూజారి మంగమ్మవెంకట్, వార్డుసభ్యులను, కోఆప్షన్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మండల వైస్ ఎంపిపి ఎల్ది మల్లయ్యగౌడ్ మాట్లాడుతూ అమనగల్ గ్రామపంచాయతీ ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చెందిందని గ్రామానికి సర్పంచ్ చేసిన కృషి అభినందనీయం అన్నారు. రాజ్యాంగ బద్ధంగా ప్రజలచే ఎన్నుకోబడిన వారు ప్రజాప్రతినిధులుగా ఐదు సంవత్సరాలు మాత్రమే ఉంటారని కాని వారు చేసిన పనులు ప్రజలకు ఎల్లప్పుడు గుర్తుండిపోతాయని అన్నారు.

## రోడ్లను ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేయడంతో రోడ్డు ప్రమాదాలు



*కామేపల్లి, ఫిబ్రవరి 1,, ప్రభాతవార్త :*
స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్ గురువారం కామేపల్లి మండలంలో పర్యటించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, ఆర్ అండ్ బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి చంద్రశేఖర్, అసిస్టెంట్ ఇంజనీరింగ్ ఎన్ వరప్రసాద్, పంచాయితీ కార్యదర్శులు జి నెహ్రూ, భార్గవిలు ముచ్చర్ల క్రాస్ రోడ్డు, కొమ్మినేపల్లి, కొత్తలింగాలలో రోడ్లను ఆక్రమించిన దుకాణాలను పరిశీలించి దాని వలన రోడ్డు ప్రమాదాలతో పాటు ప్రజలకు కలిగే అసౌకర్యాలపై అవగాహన కల్పించవల్సిందిగా అధికారులకు సూచనలు చేశారు.

## వేధింపులకు తాళలేక మహిళ ఆత్మహత్య



*కామేపల్లి,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :*
వేధింపులు తాళలేక మహిళా ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామంలో చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు.... ఎస్సై పి ప్రవీణ్‌కుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి.... ఈసం మౌనిక (22) ఇదే గ్రామానికి చెందిన గుడిమెట్ల గోపికృష్ణ ఏడాది క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. కొద్ది రోజుల నుంచి భర్తతో పాటు కుటుంబ సభ్యులు అదనపు కట్నం కోసం మౌనికను వేధిస్తున్నారు. మనస్తాపానికి గురైన ఆమె జనవరి 12న పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. దీంతో కుటుంబీకులు ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మెరుగైన వైద్య సేవల కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్ళారు. చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి తల్లి రమణ ఫిర్యాదు మేరకు భర్త గోపికృష్ణతో పాటు వారి కుటుంబీకులపై అదనపు కట్నం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ప్రవీణ్‌కుమార్ గురువారం తెలిపారు.

## సర్పంచ్ వనిగండ్ల అలేఖ్య దంపతులకు సన్మానం



*తల్లాడ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త*
మండల పరిధిలోని కేశవాపురం సర్పంచ్ వనిగండ్ల అలేఖ్య అశోక్ కుటుంబ సభ్యులను పాలకవర్గంతో పాటు గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఐదేళ్ళపాటు సర్పంచ్‌గా పనిచేసిన వారిని గురువారం గ్రామస్థులు సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థులు చూపిన అభిమానానికి అభినందనలు తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తిపై కేసు

*పాల్వంచ, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:*
పట్టణంలో తరచూ ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతూ లా అండ్ ఆర్డర్ పరిరక్షణకు భంగం కల్పిస్తున్నా పట్టణానికి చెందిన ప్రసాద్‌పై పట్టణ పోలీసులు బుధవారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టణ ఎస్సై రాము తెలిసిన వివరాల ప్రకారం... బొల్లోరుగూడెం నివాసం అయిన ప్రసాద్ ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకుండా తరచూ రాత్రి పగలు తేకుండా తన సొంత ట్రాక్టర్ల ద్వారా స్థానిక వాగుల నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణాకు పాల్పడుతూ లా అండ్ ఆర్డర్ పరిరక్షణకు భంగం కల్పిస్తున్నాడని ఈ నేపధ్యంలో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## రూ.2లక్షలు విలువ చేసే గంజాయి పట్టివేత



*కొణిజర్ల, ఫిబ్రవరి01,ప్రభాతవార్త:*
మండల పరిధిలోని తనికెళ్ల గ్రామ శివారులో రూ.2లక్షలు విలువ చేసే గంజాయిని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు వైరా ఎక్సైజ్ పోలీస్ అధికారులు గురువారం తెలిపారు. వారి వివరాల ప్రకారం డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఖమ్మం జి.జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి జి.నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైరా ఎక్సైజ్ పోలీస్ అధికారులు కొణిజర్ల మండల పరిధిలో తనికెళ్ల గ్రామ శివారులో గురువారం తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో తనిఖీ చేయగా వారి వద్ద అక్రమంగా తరలిస్తున్న గంజాయి దొరకడంతో అదుపులోకి తీసుకొని సుమారు 8 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, ఇట్టి గంజాయి విలువ రూ.2లక్షలు ఉంటుందని తెలిపారు. పట్టుబడిన వ్యక్తి వివరాలు కృష్ణ మండల్ మల్కాన్‌గిరి జిల్లా ఒడిశా రాష్ట్రానికి చెందినవాడని, ఇతను ఎండు గంజాయిని ఒడిషా నుండి హైదరాబాద్ తరలిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి దాడుల్లో ఎక్సైజ్ అధికారులు రమ్య, కిరీటి, మమత, సిబ్బంది రవి, సీతారాం, శ్రావణ్‌కుమార్, నాగేంద్రమ్మ ఉన్నారు.

## మోటారు సైకిళ్ళు ఢీ.... ఇరువురికి తీవ్ర గాయాలు



*కామేపల్లి,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :*
కామేపల్లి మండలం పొన్నెకల్లు స్టేజీ వద్ద గురువారం మోటార్ సైకిళ్ళు ఢీ కొన్న సంఘటనలో ఇరువురికి తీవ్ర గాయాలైయ్యాయి. అందుకు సంబంధించిన వివరాలు... స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి... ముక్కెర మనోజ్ నుంచి ఖమ్మంకు మోటార్ సైకిల్‌పై వెలుతుండగా లింగాల నుంచి మోటార్ సైకిల్ పై లచ్చతండా వెలుతున్న గుగులోత్ సక్రు మనోజ్‌ను ఢీకొట్టడం జరిగింది. ఈ సంఘటనలో మనోజ్, సక్రు ఇరువురికి తీవ్ర గాయాలైయ్యాయి. కామేపల్లి 108 ఈఎంటీ బి లింగమూర్తి, పైలెట్ రాయల రామారావు వారికి ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## రేవంత్‌రెడ్డి దృష్టికి ఉపాధ్యాయుల సమస్యను తీసుకెళ్ళి పరిష్కరిస్తా: పొంగులేటి

*కామేపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :*



ఉపాధ్యాయుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడంలో సహకరిస్తానని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గురువారం పేర్కొన్నారు. పీఆర్టీయు మండల శాఖ రూపొందించిన డైరీలను ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యల సాధనలో పీఆర్టీయు చేస్తున్న కృషిని అభినందించారు. రాబోయే కాలంలో పాఠశాలల అభివృద్ధికి మరింత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు మండల అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, పి రాములు, గౌరవాధ్యక్షులు జైబా, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎలమద్ది వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ వెంకటేశ్వర్లు, ఎస్ నాగిరెడ్డి, టి వెంకన్న, కె వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.




# ఇప్పచెట్లు అంతరించుపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

భద్రాచలం ప్రభాతవార్త:

శ్రీ సీతారామచంద్ర స్వామివారికి అతిప్రీతిపాత్రమైన ప్రసాదం, గిరిజన కుటుంబాలకు ఉపాధి కల్పించే, ఇప్పపువ్వు చెట్లను విరివిగా పెంచి ఇప్ప చెట్లు అంతరించిపోకుండా కాపాడుకునే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. గురువారం ఐటీడీఏ కార్యాలయం లోపలి ఆవరనలో ఇప్పపువ్వు మొక్కలను, యూనిటీ అధికారుల సమక్షంలో ఆయన నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన గ్రామాలలో ఇప్పన చెట్టు ద్వారా వచ్చే ఇప్పపువ్వు, ఖండంతరాలకు పేరు ఉన్న శ్రీ సీతారామచంద్రుల వారి ప్రసాదంలో కూడా వినియోగిస్తారని, ఇప్పపువ్వు ద్వారా గిరిజనులు మూడు నెలల పాటు జీవనోపాధి పొందుతారని, అలాగే ఇప్పపువ్వు సేకరణ చేసిన తర్వాత వాటిని ఎండబెట్టి జీసీసికి విక్రయించి



గిరిజనులు ఆర్థిక స్వాలంబన దిశగా ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తున్నారని, అలాగే గిరిజనులు ఇప్పపువ్వు ద్వారా ఇప్ప నూనె కూడా తీస్తారని, ఇప్ప నూనె వలన దీర్ఘకాలిక రోగాలకు ఉపయోగిస్తారని, ఎన్నో లాభాలు ఉన్న ఇప్ప పువ్వు సేకరణను గిరిజనులు సేకరించి ఆర్థికంగా బలోపేతం కావడానికి ఐటీడీఏ కార్యాలయానికి వచ్చే గిరిజులు ఇప్ప పువ్వు చెట్ల యొక్క వాటి అవసరాలను తెలుసుకోవడానికి ఐటీడీఏ పరిసరాలలో, బయట లోపల ఈ ఒక్క మొక్కలను నాటి వాటిని సంరక్షించి వాటి ఎదుగుదలకు కృషి చేయడంతో పాటు చెట్ల ప్రాముఖ్యత గురించి గిరిజనులకు తెలియజేయడం జరుగుతుంది ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్ఓ సురేష్ బాబు, ఏపీఓ పవర్ మునీర్ పాషా, ఏటీడీఏ నరసింహారావు, మేనేజర్ ఆదినారాయణ, చిట్టిబాబు, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ టేకు కలప పట్టివేత

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం అటవీ రేంజ్ పరిధిలోని దుమ్ముగూడెం మండలం గిన్నెలగూడెం గ్రామ సమీపంలో అక్రమంగా దాచి ఉంచిన టేకు దిమ్మెలను అటవీ శాఖ అధికారులు గురువారం దాడి చేసి పట్టుకున్నారు. సమీప ఛత్తీస్‌ఘఢ్ నుండి కొందరు వ్యక్తులు అక్రమంగా టేకు కలపను తీసుకువచ్చి గిన్నెలగూడెం గ్రామ పరిసరా ప్రాంతాల్లో దాచి ఉంచారనే సమాచారంతో అటవీ శాఖ టాస్క్ ఫోర్స్, రెండ్ అధికారి ప్రసాద్, దుమ్ముగూడెం అటవీ రెంజ్ అధికారి కనకమ్మలు తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు రూ.2,18,000 టేకు దిమ్మెలను స్వాధీన పరుచుకొని దుమ్ముగూడెం అటవీ రెంజ్ కార్యాలయానికి తరలించారు. ఈ దాడుల్లో డిఆర్ఓ శోభా నాయక్, సిబ్బంది వెంకట్ రత్నం, సుశ్మిత, విధియ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్పంచ్, ఉపసర్పంచ్ పాలకవర్గం సభ్యులకు సన్మానం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్యాదర్శి బాలయ్య అధ్యక్షతన గురువారం సర్పంచ్ పాలకవర్గ సభ్యులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచ్ భూక్య శ్రావణి, ఉప సర్పంచ్ ఎడమకంటి ఝాన్సీ లక్ష్మిలు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాలైన సిసి రోడ్లు, కల్వర్టులు, డ్రైనేజీ, మంచినీటి సదుపాయం పాలకవర్గ సహకారంతో ఏర్పాటు చేశామని తెలిపారు. కరోనా సమయంలో వరదల సమయంలో పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, అధికారులు సేవలు మరువలేమని గుర్తు చేశారు. అనంతరం పలువురు వార్డు సభ్యులు మాట్లాడుతూ.. తమ పాలకవరగనం హయాంలో గ్రామంలో మంచి పనులు చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుష్ణు వ్యాధిపై అవగాహన సదస్సు

చర్ల ప్రభాతవార్త:



పెద్ద మిడిసిలెరు ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలకు కుష్ణు వ్యాధిపై గురువారం అవగాహన సదస్సు నిర్వహిం చారు. సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దివ్య నయన మాట్లాడుతూ.. కుష్ణు వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి, చికిత్స చేయడం వలన అంగ వైకల్యం రాకుండా కాపాడవచ్చు అని అవగాహన కల్పించారు. విద్యార్థులు అందరికి వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, ఉపాధ్యాయులు డిపిఎంఓ సత్యనారాయణ, హెచ్ఈఓ బాబురావు, ఎంఎల్‌హెచ్‌పీ దీప్తి మౌనిక, హెల్త్ అసిస్టెంట్ శ్రీలక్ష్మి, ఆశా కుమారి పాల్గొన్నారు.

## డీఈవో ఆకస్మిక తనిఖీలు తనిఖీలు

చర్ల ప్రభాతవార్త:

జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వరచారి చర్ల మండలంలో గురువారం ఉన్నత పాఠశాలలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. 10వ తరగతి పిల్లల విద్యాబోధనపై సమీక్షా, పిల్లలో సామరద్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. వారితో పాటుగా మండల విద్యాశాఖఅధికారి బి.ఝుంకిలాల్, జిల్లా ప్లానింగ్ కొఆర్డినేటర్ సతీష్, ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

## ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మె విజయంతంచేయండి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



నిర్మాణ రంగ కార్మికుల కోసం అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న 1996 నిర్మాణ రంగ కార్మికుల చట్టాన్ని, 1979 వలస కార్మికుల సంక్షేమ చట్టాన్ని కేంద్ర బీజేపీ ప్రభుత్వం రద్దు చేయటాన్ని నిరసిస్తూ ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా నిర్మాణ రంగ కార్మికుల సమ్మె జరుగుతుందని, ఈ సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి, సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎం.బి.నర్సా రెడ్డి విజ్ఞప్తి చేశారు. సమ్మె సన్నాహక కార్యక్రమల్లో భాగంగా భద్రాచలం పట్టణంలో పెయింటర్లు, కార్పెంటర్లు, మార్బుల్, టైల్స్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించారు. ఈ జనరల్ బాడీ సమావేశాల్లో నిర్మాణరంగ కార్మికులు, సిఐటియు నాయకులు జాకీర్, చిన్నరాజు, అప్పారి రాము, అనుగోజు మధు, చాట్ల శ్రీను, భాష తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు ఇన్చార్జిగా రమేష్

నల్లబెల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ నల్లబెల్లి మండలం ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ఇన్చార్జిగా మూడు చెక్కలపల్లి గ్రామానికి చెందిన వంగ రమే ష్‌ను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాట తిరుపతి రెడ్డి పేర్కొన్నారు .ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఎమ్మెల్సీ ఓటరు నమోదు మండల ఇన్చార్జిగా వంగ రమేష్‌ను నియమించినట్లు ఆయన తెలిపారు. అనంతరం నియామక పత్రాన్ని రమేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్ గౌడ్, మాజీ మార్కెట్ ప్రెసిడెంట్ మాలోతు చరణ్ సింగ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, నాయకులు ఆంగోతు పుల్‌సింగ్, డ్యాగల కృష్ణ, ఉమ్మడి కుమార్‌స్వామి, రఘు, అఖిల్, మధు, అనిల్, చందు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 3న బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

**-బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:




ఈనెల 3వ తేదీన మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు అధ్యక్షతన జరుగుతుందని, నియోజకవర్గంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ పిలుపునిచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాయకత్వం, కార్యకర్తలు ఏ విధంగా ముందుకు వెళ్లాలో రాష్ట్ర స్థాయి నాయకులు కార్యకర్తలకు వివరిస్తారని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోవడం ఖాయమని, పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా గులాబీ సైన్యం కృషి చేసే విధంగా జరిగే సన్నాహా సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల అధ్యక్షులు అరికెళ్ల తిరుపతిరావు, ఆకోజు సునీల్ కుమార్, తాండ్ర నరసింహారావు, కోటగిరి ప్రబోధ్ కుమార్, కోలా రాజు, డానియల్ ప్రదీప్, కాపుల నవీన్ పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డాక్టర్ రవీందర్ అన్నారు. మండలంలోని మల్లంపల్లి కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో గురువారం నర్సంపేట ఆర్‌బిఎస్‌కే ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్ని రకాల వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. మన చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంజుల, సిబ్బంది అన్నపూర్ణ, దివ్య, రమ్యశ్రీ, శ్రీదేవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# నెంబర్లు ప్లేట్ లేని మూడు లారీల సీజ్

**పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ లారీ డ్రైవర్లు, యాజమనులపై కేసులు**

**అక్రమంగా రవాణా చేసేందుకు ఇసుక లోడు కోసం వెళ్తున్న లారీలు**

**వైరా ఏసీపి రహెమాన్**

*బోనకల్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త*

రాత్రివేళలో ఆంధ్రా ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుకను తరలించేందుకు ఖమ్మం జిల్లా మధిర, బోనకల్ క్రాస్ రోడ్డులో నెంబర్ ప్లేట్ లేకుండా వెళ్తున్న మూడు లారీలను సీజ్ చేసి యాజమానులపై, డ్రైవర్లపై బోనకల్ పోలీసు



స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు వైరా ఏసిపి రహెమాన్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకుజిల్లా సరిహద్దు పోలీసు స్టేషన్ల ఎస్‌హెచ్ఓలను అప్రమత్తం చేయడి



జరిగిందన్నారు. అందులో భాగంగా గత కొంతకాలంగా ఖమ్మంలోని ఇసుక మాఫియా ఆంధ్ర ముఠాతో చేతులు కలిసి ఆంధ్రప్రదేశ్ ఇసుక క్వారీల నుంచి నిబంధనలకు విర్దుదంగా బోనకల్ మండలం మీదుగా రాకపోకలు సాగిస్తూ ఇది ఆంధ్ర ఇసుక అంటూ అధిక ధరలక అమ్ముకుని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న నేపధ్యంలో వాహనాల తనిఖీలు ముమ్మరం చేసినట్టు తెలిపారు. అందులో భాగంగా ఎటువంటి అనుమతులు, బిల్లులు లేకుండా నందిగామ రీచ్ నుంచి ఖమ్మం కేంద్రానికి లారీలో ఇసుకను తరలించేందుకు నెంబర్ ప్లేటు లేకుండా వెళ్తున్న మూడు లారీలను పట్టుకున్నట్లు తెలిపారు. ఇసుక తరలింపు క్రమంలో ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగినా తప్పించుకునేందుకు సిసి కెమెరాలకు, పోలీసు చలాన్లకు దొరకకుండా ఉండేందుకు లారీ యాజమానుల సూచనల మేరకు నెంబర్ ప్లేట్ తొలగించినట్టు నిందితులు వెల్లడించినట్టు తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంతా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఇసుక రవాణా చేస్తున్న లారీలపై దృష్టి పెట్టామని అన్నారు. నిందితులపై చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇసుక మాఫియాను కట్టడి చేస్తామని తెలిపారు. నిందితుల వివరాలు వెల్లడించారు.

బండి కొండలరావు, టేకులపల్లి, ఖమ్మం, లారీ నెంబర్ ఎపి05, టిడి 4459, టిఎస్ 07



యుఎఫ్ 3333 లారీ యాజమాని, చెలమల్ల సుమంత్ కుమార్, రోటరీ నగర్, ఖమ్మం, (టిఎస్ 04, యుడి 8388 లారీ యాజమాని), యాఁర మహేందర్, పెరుమాళ్ల సంకీస, డోర్నకల్ మండలం మహాబూబాబాద్ జిల్లా, యాఁర సతీష్, పెరుమాళ్ల సంకీస, డోర్నకల్ మండలం మహాబూబాబాద్ జిల్లా, ఇరుగు సుదర్శన్, ఈశ్వర మాదారం, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా వారిగా గుర్తించినట్లు తెలిపారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

*మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,ఫిబ్రవరి1,ప్రభాతవార్త*

కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని హమాలి కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న పిలుపునిచ్చారు. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో గుట్టయ్య అధ్యక్షతన జరిగిన హమాలి కూలి మేస్త్రీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ హమాలి కార్మికులకు కనీస వేతనంగా రూ. 26వేలు ఇవ్వాలని, 50సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి నెలకు రూ.10వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని, భీమా



సౌకర్యం కల్పిస్తూ వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం మెమోరాండం వ్యవసాయ మార్కెట్ సెక్రటరికి అందజేశారు. వెంకన్న, రవి, కాంతి, సేవ్య, లక్ష్మణ్, నవీన్, ఐలయ్య, నాగమ్మ, బాలు, లచ్చు, హరి, మని తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెలో అన్నివర్గాలు పాల్గొనాలి

*మహబూబాబాద్,ఫిబ్రవరి1,ప్రభాతవార్త*

సిఐటియు అనుబంధ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో



వజ్రం రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు మాట్లాడుతూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా సిఐటియు, జాతీయ కార్మిక సంఘాలు, రైతుసంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, జాతీయ బ్యాంకుల యూనియన్‌లు సమ్మెలో పాల్గొంటారని కార్మికులు, ప్రజలు అధికంగా పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, నూనె శ్రీనివాస్, పులిపాక నాగరాజు, రాంబాబు, అంబాల శ్రీనివాస్, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారులకు సహకరించాలి


*మహబూబాబాద్,ఫిబ్రవరి1,ప్రభాతవార్త*

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో మిషన్ భగీరధ ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు సరఫరా చేస్తున్నామని నీటి సరఫరాపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నందున పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారులకు సహకరిచాలని మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. మున్సిపాలిటి పరిధిలో రెండు నల్లాలు, వృదాగా ఉన్న నల్లాల వివరాలు, పన్ను విదింపు తదితర అంశాలపై మున్సిపల్ సిబ్బంది నేటి నుండి సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. నల్లా కనెక్షన్‌కు ధరఖాస్తుతో పాటు ఆధార్, మోబైల్‌నెంబర్ తదితర జిరాక్స్ పత్రాలు జతచేసి ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఆస్తిపన్నులు, నల్లాపన్నులు బకాయిల ఉంటే వెంటనే చెల్లించాలని లేనియెడల వారి నల్లా కనెక్షన్‌ను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు.

## వర్సటైల్ విద్యార్థుల క్షేత్రస్థాయి సందర్శన

*మహబూబాబాద్‌రూరల్,ఫిబ్రవరి1,ప్రభాతవార్త*

మహబూబాబాద్‌లోని వర్సటైల్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు గురువారం క్షేత్రస్థాయి సందర్శన చేశారు.పర్వతగిరి గ్రామాన్ని సందర్శించి రైతులను వరినాటు వేసే విధానం, దున్నడం, విత్తనాలు చల్లడం, బురద పొలాన్ని చదునుచేయడం తదితర అంశాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పంటలపై ఏయే ఎరువులు వేయాలి ఏ విధంగా చల్లాలో వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయంలో లాభ నష్టాలు ఏ విధంగా ఉంటాయో అడిగి తెలుసుకున్నారు.




## దుర్గమ్మకు లింగాల కమలరాజు శ్రద్ధాంజలి



*బోనకల్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త*

పెద్దబీరవల్లి మాజీ సర్పంచ్ తాళ్లూరి దుర్గమ్మ దశదిన కర్మకు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల రాజు హాజరయ్యారు. జిల్లా నాయకులు కర్వేద సుధాకర్‌రావు, సిపిఎం నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, గ్రామ టిఆర్ఎస్ నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు ఎనబది శ్రీనివాసరావు, కార్యదర్శి రెడ్డిబోయిన వద్దండు దేగల బాబు, నల్లబెల్లి అల్లప్ప, వారి కుటుంబ సభ్యులు పాల్గొని నివాళ్లర్పించారు.

## సర్పంచ్‌కు ఘన సన్మానం



*చింతకాని, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త*


మండల పరిధిలోని నాగలికొండ గ్రామంలో గురువారం పంచాయతీ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. పంచాయతీ పాలకవర్గం ముగిసిన సందర్భంగా సర్పంచ్ చట్ల సురేష్‌ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నుకుంటే పార్టీలకతీతంగా గ్రామంలో అభివృద్ధి చేశామని, ఇంతకాలం సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి భగవాన్, నాయకులు శ్రీను, మధుసూదన్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా వీడ్కోలు సమావేశం



*తరిగొప్పుల, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :*

సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యుల పదవీ ముగియడంతో సన్మాన కార్యక్రమాన్ని మండలకేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీల సంజీవ, ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, జీపీసిబ్బంది శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. గడిచిన వారి పదవీకాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ఒడిదుడుకులు తీపి గుర్తులు చర్చించుకుని ఒకరినొకరు అభినందనలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ దామెర ప్రభుదాస్, ఉపసర్పంచ్ అంకం శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎంపీడీవో ఆలేటి దేవేందర్‌రెడ్డి, ఎంపీవో మిస్బా ఆలం, నాయకులు జొన్నగోని సుదర్శన్‌గౌడ్, చిలువేరు లింగం, అంకం రాజారాం, నేతుల సత్తయ్య, యాదగిరి,జైపాల్, ఏఎన్ఎం వసంతరాణి, వార్డుసబ్యులు అంగన్‌వాడీ ఆశావర్కర్లు పాల్గొన్నారు.




# ఐఎన్‌టీయూసీ కొత్తకమిటీల రద్దు ప్రకటన అవాస్తవం, అసత్య ప్రచారం

**కొత్తగూడెం, ఫిబ్రవరి 1 - (ప్రభాతవార్త):** సింగరేణిలో ప్రాతినిధ్య కార్మిక సంఘంగా గెలిచిన ఐఎన్‌టీయూసీ కొత్తకమిటీల రద్దు ప్రకటన పూర్తి అవాస్తవం, అసత్యప్రచారమని, దీన్ని తామంతా పూర్తిగా ఖండిస్తున్నామని ఐఎన్టీయూసీ ముఖ్యనేతలు చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గురువారం ఐఎన్‌టీయూసీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి జనక్‌ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ఐఎన్‌టీయూసీ విజయంలో కొత్త, పాత కమిటీల పాత్ర ఎంతో ఉందని, అందరి సమిష్టి కృషితోనే విజయం సాధించామన్నారు. ప్రతీ ఒక్కరికీ న్యాయం చేశామని, కొందరు వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం కార్మిక సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి చేస్తున్న వారి కుట్రల్లో భాగంగా కొత్తగా ప్రకటించిన కమిటీలను రద్దు చేసునతన్నట్లు అసత్యప్రచారాలు చేయడం సరికాదన్నారు. నిత్యం కార్మికుల పక్షాన ఉండి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, నటరాజ్, కుమార్, గోపు కుమార్, విప్లవరెడ్డి, విజేందర్, సకినాల సమ్మయ్య, జెల్లి కిరణ్ వెంకటాచారి, గోల్కొండ నవీన్, పోచం శ్రీనివాస్, వెజ్జాల శ్రీనివాస్, రాజశేఖర్, రమాకాంత్, జే.రవి, కుంచెం వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, ఆనంద్, నరేష్, టీఎస్ శంకర్, మోహన్‌రావు, ఓంప్రకాష్, అశోక్, ప్రేమ్, పొన్నాల కృష్ణమూర్తి, భరత్, బాను, మధుసూధన్, కోటేశ్వరరావు, రమేష్, ముత్తయ్య, స్వామి, నరసింహారావు, పాషా పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎంను కలిసిన మంగీలాల్ నాయక్



**జూలూరుపాడు, ఫిబ్రవరి 1 - (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్‌శాఖ, ఆర్థిక శాఖల మంత్రి మల్లు భట్టివిక్రమార్క ను హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాయదత్రలోని ఒక సన్నివేశ చిత్రాన్ని జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ ఆయనకు అందించారు. మండల అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంగీలాల్ నాయక్‌తో మాట్లాడుతూ.... జూలూరుపాడు మండల రాజకీయ పరిణామాలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు కార్యకర్తలను సిద్ధం చేయాలని, మండల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## జీవో 76 ద్వారా ఇంటి పట్టాలకు ధరఖాస్తులు చేసుకున్న వారికి పట్టాలు ప్రక్రియ ప్రారంభించాలి



**కొత్తగూడెం, ఫిబ్రవరి 1 - (ప్రభాతవార్త):** జీవోనంబర్ 76 ద్వారా ఇంటి పట్టాల కోసం ధరఖాస్తులు చేసుకున్న లబ్దిదారులకు పట్టాల ప్రక్రియ ప్రారంభించాలని బీఎస్పీ జోనల్ ఇంచార్జి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పార్టీ శ్రేణులతో కలిసి డీఆర్‌వో రవీంద్రనాథ్‌కు వినతి పత్రాన్ని అందించారు. పట్టణంలో ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటూ యాజమాన్య హక్కులు లేని వారి కోసం ప్రవేశపెట్టిన ఈ జీవో ద్వారా ఇంటి పట్టా కోసం ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు పట్టాల పంపిణీ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని అన్నారు. ఎన్నికలకు ముందు పట్టాల పంపిణీ అంటూ హడావుడి చేసిన అధికారులు వందలాది మందిపేదలకు ఇంటి పట్టా అందని ద్రాక్షలా మారిపోయిందని, వందలాది మంది పట్టాల కోసం చలాన్లు కూడా కట్టారని, అయితే కొంత మందికి మాత్రమే సర్వే చేసి ఎన్నికల కోడ్ ఉందని ఆన్‌లైన్ నిలిపివేయడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, శనిగరపు నిరంజన్ కుమార్, అల్లకొండ శరత్, కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## రూ.29కే భారత్‌రైస్ పథకం అద్భుతం

**కొత్తగూడెం, ఫిబ్రవరి 1 - (ప్రభాతవార్త):** దేశంలోని పేదలు, మధ్యతరగతి వర్గాల అభివృద్దే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ అన్నారు. కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా అన్ని వర్గాలకు, అన్ని రంగాలకు, మౌలిక సదుపాయాలకు కల్పనకు పెద్దపీట వేశారని అన్నారు. ముఖ్యంగా దేశంలో అత్యధికంగా ఉన్నటువంటి పేదలను దృష్టిలో పెట్టుకొని సబ్సిడీతో 29 రూపాయలకు భారత్‌రైస్ పేరుతో బియ్యాన్ని అందించడం చాలా సంతోషకరమని అన్నారు. గత పది సంవత్సరాలుగా ప్రధాని మోడీ నాయకత్వంలో మహిళలకు ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయడం జరిగిందని, అదే విధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద అనేక మంది పేదలకు ఇల్లు నిర్మించుకున్నారన్నారు.



## సీఎం చేతుల మీదుగా టీసీఆర్‌పీఏ నూతన డైరీ ఆవిష్కరణ

**చండ్రుగొండ, ఫిబ్రవరి 1 - (ప్రభాతవార్త):**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా టీసీఆర్‌పీఏ నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షుడు గంగుల కృష్ణారెడ్డి, తిరుదాసు సంతోష్‌కుమార్, నాగేశ్వరరావు, జిల్లా సీఆర్‌పీ యూనియన్ అధ్యక్షుడు బానోత్ సేవ్యా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిలు పాల్గొని సీఎం సమక్షంలో ఈ డైరీని ఆవిష్కరింపజేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పూర్తిగా వివరించడం జరిగిందని, సీఎం అన్ని విషయాలపై తనకు అవగాహన ఉందని, తమ విషయం తన దృష్టిలో ఉందని స్పందించారని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఈ సందర్భంగా సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

## వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన పంచాయతీ కార్యదర్శుల బృందం



**చుంచుపల్లి, ఫిబ్రవరి 1 - (ప్రభాతవార్త):** జిల్లా కలెక్టర్ ఆదేశాలు తెలంగాణ హైకోర్టు వారి సూచనల మేరకు జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారి ఆదేశాలతో నందాతండా పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి కోర్టు కేసు వివాదంలో ఉన్న కర్రి కోటేశ్వరరావు, మాలోత్ శ్రీను వివాదాస్పద స్థలంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సర్వే కోసం పంచాయతీ కార్యదర్శులు మూడు బృందాలుగా విడిపోయి ఒక్కొక్క బృందంతో ఇద్దరు కార్యదర్శులు, ఒక పంచాయతీ గుమస్తా చొప్పున 14 ఎకరాల 8 గుంటల మొత్తం స్థలాన్ని కూడా ఇండ్ల నిర్మాణం, సింగిల్ గది నిర్మాణం, ఖాళీ ప్రదేశాలను గుర్తించి సర్వే చేసి నిర్దేశించిన ఫార్మాట్‌లో వాటి వివరాలను నింపారు. దీనికి సంబంధించిన ఫోటోగ్రఫీ, డాక్యుమెంట్లు అన్నింటినీ కూడా సేకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పానెం కృష్ణ, ఎంపీవో గుంటి సత్యనారాయణ, ఆర్ఐ మంగ్యా, సర్వేయర్ నేతృత్వంలో పంచాయతీ కార్యదర్శులు కే.సత్యనారాయణ, బాష, హనుమంతు, ఎన్‌సీహెచ్ రఘు, జర్పుల రవికుమార్, కుర్ర కార్తీక్, ఉపేందర్, గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్లు శ్రీకాంత్, అశోక్, కిషోర్, సురేష్‌లు పాల్గొన్నారు.

## ఆర్టీసి కండక్టర్లపై భౌతిక దాడికి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ప్రభాతవార్త- బాలసముద్రం:** హయత్‌నగర్ డిపో బస్సు కండక్టర్‌పై మద్యం మత్తులో ఉన్న మహిళా ప్రయాణికురాలు అసభ్యకర పదజాలంతో దూషిస్తూ కండక్టర్‌పై భౌతికదాడి పాల్పడ్డ ఘటనను ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈ.వెంకన్న అన్నారు. ఈ మధ్యకాలంలో ఇలాంటి ఘటనలు ఆర్టీసి కండక్టర్ డ్రైవర్ల మీద తరుచూ జరుగుతున్నవి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసి యాజమాన్యం తక్షణమే స్పందించి అకారణంగా కండక్టర్, డ్రైవర్లపై దాడులకు పాల్పడుతున్న దోషులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించే సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## పదవతరగతి పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**పర్వతగిరి, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త):** స్థానిక కొంకపాక ఉన్నత పాఠశాలలో గురువారం 10వ తరగతి విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలపై, పరీక్షలలో మంచి గ్రేడ్ సాధించడానికై మరియు నిర్భయంగా పరీక్షలు వ్రాయడం ఎలా అనే మొదలగు అంశాలపై కాంప్లెక్స్ స్థాయిలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి చదువుల సత్యనారాయణ, మండల నోడల్ అధికారి లింగారెడ్డి మరియు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భిక్షపతిలు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలపై సూచనలు మరియు అవగాహన కల్పించారు. రిసోర్స్ పర్సన్‌గా భాస్కర్, కృష్ణమూర్తి, శాంతికిరణ్, ఆనంద్‌మోహన్, మజర్, రమేష్ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో తిష్టవేసిన మండల అధికారులకు బదిలీలు ఉండవా: ఆర్ఎస్పి

**పర్వతగిరి, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల ఉన్నతాధికారులను బదిలీ చేపట్టిన నూతన పాలన విధానములో మార్పులు చేర్పులు చేపట్టడం కోసం జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం పట్ల రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. పర్వతగిరి మండల స్థాయి కొంత మంది అధికారులు పదవీ బాధ్యతలు చేపట్టిన ఐదు సంవత్సరాల పూర్తి కావస్తున్నప్పటికి కొంత మంది మండల స్థాయి అధికారులు తిష్ట వేసి ప్రజాభివృద్ధి పనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇష్టానుసారముగా పనిచేస్తున్న అధికారులను సంబంధిత జిల్లా అధికారులు వెంటనే గుర్తించి తక్షణమే బదిలీ చేసి బదిలీ చేసిన స్థానంలో మండలానికి కొత్త అధికారులను నియమించాలని అభిప్రాయపడుతున్నామన్నారు. కొంతమంది అధికారులు బిఆర్ఎస్ నాయకుల కనుసైగలలో జరిగిన అభివృద్ధి పనులలో నాణ్యతమైన పనులు చేయించవలసిన అధికారులు నాణ్యత లేకుండా నాసిరకం పనులు చేయించి పనులు పూర్తిగా చేయకుండానే పూర్తిస్థాయిలో పనులు చేసినట్టు రికార్డులు సృష్టించి బిల్లులు డ్రా చేయడం జరిగింది. శాసనసభ ఎన్నికల ముందు సోషల్ ఆడిట్‌కు సహకరించకుండా నిర్లక్ష్యం చేయడంతో విధి లేని పరిస్థితుల్లో సోషల్ ఆడిట్ అధికారులు నామమాత్రంగా సోషల్ ఆడిట్ చేసి చేతులు దులుపుకున్నారన్నారు. టిడిపి మండల నాయకులు కట్ట వీరభద్రయ్య, దుబ్బర సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై కళాజాత

**తరిగొప్పుల, ఫిబ్రవరి1 (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని కొత్తతండా గ్రామ పంచాయతీ ఆవరణలో జనగామ జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి స్టేషన్‌ఘన్‌పూర్ టీం ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత తదితర కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ తమ ఆటపాటలతో గురువారం కళాజాత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ గడిపె బాలయ్య, పిన్న మల్ల సాంబయ్య, తిప్పర్తి శ్రీనివాసులు, బావండ్లపల్లి చిరంజీవి, సంపత్‌కుమార్, విజయ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య సిబ్బందికి పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి



పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:
ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బందికి నాలుగు నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డీసీహెచ్ఎస్ రవిబాబును కోరారు. ఆయనతో పాటు డాక్టర్ ముక్కంటేశ్వరరావు, డాక్టర్ సోమరాజుదొరలకు వినతి పత్రాలు అందించారు. స్పందించిన డాక్టర్ రవిబాబు నాయక్ ఫోన్‌లో కాంట్రాక్టర్‌తో మాట్లాడి ఒక నెల జీతం రెండు రోజుల్లో ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, దుగ్గిరాల సుధాకర్, శనిగరపు శ్రీనివాసరావు, వెంకట్రావ్, ఉప్పుశెట్టి రాకేష్, గిరి, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో దుగ్గిరాల ప్రభాకర్, శనిగరపు శ్రీనివాసరావు, ఇట్టి వెంకట్రావ్, ఉప్పుశెట్టి రాకేష్, వైఎస్ గిరి, శానిటరీ సిబ్బంది దుర్గ స్వరూపరాణి, నాగలక్ష్మీ, రుక్మిణి, కుమారి సుజాత, హుస్సేని, దుర్గాప్రసాద్, ప్రశాంత్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాలకు సన్మానం



పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:
ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కేంద్ర మార్కెటింగ్ సహకార సొసైటీకి చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన కొత్వాల శ్రీనివాసరావును నియోజకవర్గంలోని పలువురు ప్రముఖులు సన్మానించారు. పాత పాల్వంచలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఠా రామారావు, నరేందర్‌రెడ్డి, భైరిశెట్టి రవి, అబ్దుల్ ఉమర్, బుచ్చన్న, మామిడి నాగేశ్వరరావు, అజీజ్‌ఖాన్ తదితరులుపాల్గొన్నారు.

### ఐదేళ్లపాటు ప్రజలకు సేవ చేసే భాగ్యం అదృష్టం: కొత్వాల



పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:
ప్రజాప్రతినిధులకు ఐదేళ్లపాటు ప్రజలకు సేవ చేసే భాగ్యం లభించడం అదృష్టమని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. జగన్నాథపురం సర్పంచ్ బానోత్ అనీతతో పాటు పాలకవర్గం పదవీ కాలం గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా వారిని సన్మానించారు. ప్రజలచే ఎన్నుకోడి ప్రజాప్రతినిధులుగా ఉన్న ఎమ్మెల్యేలు కానీ, పార్లమెంట్ సభ్యులు కానీ, సర్పంచ్‌లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లుకు ఐదేళ్లపాటు ప్రజాసేవ చేసే భాగ్యం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీరాంమూర్తి, జగన్నాథపురం సర్పంచ్ అనీత, మూడ్ ఉషారాణి, సాయిరాం, రుక్మిణి, కొండం వెంకన్న, యర్రంశెట్టి ముత్తయ్య, మాలోత్ నందానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల ప్రత్యేకాధికారులు వీరే

బచ్చన్నపేట, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :
మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్ పదవీకాలం ముగియడంతో గురువారం నుంచి ప్రత్యేకాధికారుల పాలనకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఎంపీడీవో రఘురామకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలకు జిల్లా కలెక్టర్ శివలింగయ్య ఆదేశాల మేరకు ప్రత్యేకాధికారులను కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఆలింపూర్, గంగాపూర్, నాగిరెడ్డిపల్లికి మండల వ్యవసాయాధికారి విద్యాకర్‌రెడినడ, బచ్చన్నపేటకు డీఎవో వినోద్‌కుమార్, తమ్మడపల్లి, నక్కవాని గూడెంకు ఎంపీడీవో రఘురామకృష్ణ కేటాయించారు.

## పెద్దమ్మతల్లికి సువర్ణ పుష్పార్చన



పాల్వంచ, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:
మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి ఆలయంలో ఈవో రజనికుమారి ఆధ్వర్యంలో గురువారం అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో అర్చన చేశారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరంభక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ నెల8వ తేదీన ఆలయంలో రుద్రహోమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు గంధం వెంగళరావు, కిలారు నాగమల్లేశ్వరరావులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తూ లక్ష్మీనారాయణనాయక్ దరఖాస్తు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



మహబూబాబాద్ ఎస్టీ రిజర్వుడు పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్‌పార్టీ పీసీసీ సభ్యుడు లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ దరఖాస్తు చేశారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం అయిన గాంధీ భవన్‌లో కార్యాలయం ఇన్‌చార్జికు దరఖాస్తు అందించారు. ఈసందర్భంగా లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించానని, అయినప్పటికీ పార్టీ అధిష్టానం కోరిక మేరకు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి గెలుపుకోసం అనునిత్యం ప్రజలలో ఉండి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి గెలుపులో చాలా కష్టపడి పనిచేశానని ఆయన తెలిపారు. అధిష్టానం వచ్చే ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తామని రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ పెద్దలు మాట ఇచ్చినందున తాను మహబూబాబాద్ పార్లమెంట్‌పోటీకి సిద్ధంగా ఉన్నానని డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ తెలిపారు. పార్టీ అధిష్టానం తప్పకుండా టికెట్ కేటాయిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు కాంగ్రెస్‌పార్టీకి ఓటువేసి గెలిపించాలని డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ విజ్ఞప్తిచేశారు.

## శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

జనగామ టౌన్, ఫిబ్రవరి01 ప్రభాతవార్త :
బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని, అదేవిధంగా అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జనగామ జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షుడు బానోతు రామకోటి నాయక్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్‌చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2018సంవత్సరం నుంచి శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ బంజార జాతికి చేసిన సేవలను గుర్తిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఒక్కొక్కజిల్లాకు కోటిరూపాయలను కేటాయిస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదన్నారు. బంజారాల ఆత్మగౌరవాన్ని సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించే దిశగా ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 15న సేవాలాల్ మహారాజ్ జయంతిని ఎంతో ఘనంగా నిర్వహించే ప్రక్రియలో భాగంగా జిల్లాలో దాదాపు 40శాతం ఉన్న గిరిజనుల ఆరాధ్య దైవం జయంతిని జిల్లాలో అధికారంలో ఉన్న నాయకులు, అధికారులు ఏదో ఒక ఫంక్షన్‌హాల్‌లో జరపడం సరికాదన్నారు. జనగామ పట్టణంలో నాటి ప్రభుత్వం రెండుకోట్లతో బంజార భవనాన్ని మంజూరు చేయడంజరిగిందని, ఆభవనాన్ని పూర్తిచేసి ఆ భవనంలోనే సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను జరుపాలని కోరారు. త్వరలో జరగబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.




## వాసవీక్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:





2024 సంవత్సరానికి గాను వాసవీ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షుడిగా గూడెపు శ్రీనివాస్, కార్యదర్శిగా మహంకాళి సాయి, కోశాధికారిగా చీరాల ఉమాశంకర్‌లను క్లబ్ జిల్లా నాయకులు చలువాది ప్రకాష్ సమక్షంలో ఎన్నుకున్నారు. గురువారం ఆయన నివాసంలో జరిగిన సమావేశంలో జిల్లా నాయకుడు ప్రకాష్ మాట్లాడుతూ... వాసవీ క్లబ్ ఎక్కడ ఉంటుందో అక్కడ సమాజసేవ కార్యక్రమాలుగా ఎక్కువగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దారా నరసింహారావు, పెంద్యాల రోజాలక్ష్మీ, తాటికొండ సురేష్, ఉపసపల వెంకటేశ్వర్లు, కొప్పరపు వీరబాబు పాల్గొన్నారు.

### నియోజకవర్గస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి




పాల్వంచ, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:
బీఆర్ఎస్ పార్టీ పాల్వంచ మండల కార్యకర్తల సమావేశంలో గురువారం పాల్వంచ కిలారు నాగేశ్వరరావు ఇంట్లో నిర్వహించారు. ఈ నెల మూడవ తేదీన కొత్తగూడెంలో జరిగే నియోజకవర్గస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు పాల్గొని అందరితో మాట్లాడారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా నామా నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంతపురి రాజుగౌడ్, మహిపతి రామలింగం, కంచర్ల చంద్రశేఖర్, ఎడవల్లి కృష్ణ, మడివి సరస్వతి, కిలారు నాగేశ్వరరావు, రాంమూర్తి నాయుడు, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు పాల్గొన్నారు.

## అన్ని ప్రాంతాల్లో పారిశుధ్య పనులు వెంటనే చేపట్టాలి

పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:
పాల్వంచలోని అన్ని ప్రాంతాల్లో పారిశుధ్య పనులు వెంటనే చేపట్టాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. పట్టణంలోని 24 వార్డుల్లో సుమారు 60 కాలనీలు ఉన్నాయని, చాలా ప్రాంతాల్లో పారిశుధ్య పనులు జరగడం లేదని అన్నారు. పాల్వంచ పారిశ్రామిక ప్రాంతం కావడంతో పనులు జరగడం లేదని అన్నారు.



పాల్వంచ పారిశ్రామిక ప్రాంతం కావడంతో రోజురోజుకు పట్టణం విస్తరించుకుంటుందని, జనాభా పెరుగుదల తో పెదనద ఎత్తున ఇళ్ల నిర్మాణం, నూతన కాలనీలు ఏర్పడుతున్నాయని, వెంటనే పారిశుధ్య పనులు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో మనుపురి ప్రభాకర్, గంధం ప్రసాద్‌గౌడ్, లట్టి మురళి, మాలోత్ ప్రశాంత్ నాయక్, బత్తుల వెంకటేశ్వర్లు, గంధమల్ల కిరణ్‌గౌడ్, అశోక్, బిజిమ్, రామి నాయుడు, రాము, నరసింహారావులు పాల్గొన్నారు.

# 3న బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

**-హాజరు కానున్న మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**-మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యంబాబు, అడపా అప్పారావు**



మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 1 : ఈ నెల 3న పినపాక నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని మణుగూరులో నిర్వహించనున్నట్లు, ఈ సమావేశానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావులు హాజరవుతారని మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యంబాబు, అడపా అప్పారావు తెలిపారు. గురువారం మణుగూరు పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పినపాక నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఈనెల 3న మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశంలో మంత్రి హరీష్‌రావు రానున్న పార్లమెంటు, స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారని నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో మణుగూరు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, బొలిశెట్టి నవీన్, ఆర్. వెంకటరెడ్డి, వట్టం రాంబాబు, యడ్ల శ్రీనివాస్, వెంకటయ్యలు పాల్గొన్నారు.



## ఈ నెల 16న గ్రామీణ బంద్ రైతాంగం సిద్ధం కావాలి

**- సంయుక్త కిసాన్ మోర్చ జిల్లా నాయకులు**

కొత్తగూడెం, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక , ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా రైతులు గ్రామీణ బంద్ చేపట్టాలని సీపీఐ, సీపీఎం, న్యూ డెమోక్రసీ ప్రజాపంథా పార్టీల అనుబంధ రైతు సంఘాలతో ఏర్పాటైన సంయుక్త కిసాన్ మోర్చ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. గురువారం సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవనంలో జరిగిన విలేఖరుల సమావేశంలో కాసాని ఐలయ్య, సలిగంటి శ్రీనివాస్, ముద్దా బిక్షం, అమర్లపూడి రాము, అన్నవరపు సత్యనారాయణలు మాట్లాడారు. చారిత్రాత్మక రైతాంగ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిసూనత రైతులకు రాత పూర్వకంగా హామీ ఇచ్చి ఆ హామీని అమలుచేయకపోగా వ్యవసాయ రంగాన్ని, సహకార రంగాన్ని కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకుందని అన్నారు. రైతులపై పెట్టిన కేసులు ఇప్పటివరకు ఉపసంహరించలేదని, మృతి చెందిన 750 రైతు కుటుంబాలకు పరిహారం అందించలేదని ఆరోపించారు. ఈ సమావేశంలో బుర్ర వెంకన్న, కొండబోయిన వెంకటేశ్వర్లు, కల్లూరి కిషోర్, నాయిని రాజు, బానోత్ ధర్మ పాల్గొన్నారు.

## రేపు కొత్తగూడెంలో వెంకటేశ్వరస్వామి కల్యాణం

కొత్తగూడెం, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త: శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజియర్ స్వామివారి మంగళా శాసనములు, ప్రవచనాలతో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం, పుష్పార్చన ఈ నెల 3వ తేదీ శనివారం నాడు నిర్వహించనున్నట్లు ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు, వికాస తరంగిణి కల్యాణ కార్య నిర్వాహకులు డాక్టర్ వి.విజయ్‌కుమార్ తెలిపారు. సాయంత్రం 6 గంటల నుంచి కల్యాణ క్రతువు ప్రారంభం అవుతుందని, అశేష భక్త జనసమూహ సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని, భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సర్పంచ్‌లకు ఘన సన్మానం



**ప్రజా సమస్యల పరిష్కారంలో సర్పంచుల పాత్ర కీలకం**

**ఎంపిపి గుమ్మడి గాంధీ**

పినపాక, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచుల పదవీ కాలం పూర్తయిన నేపథ్యంలో ప్రత్యేక అధికారుల పరిపాలన నేటినుంచి కొనసాగనుంది. ఈ సందర్భంగా మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీల గ్రామ సర్పంచులను ఎంపిపి గుమ్మడి గాంధీ ఆధ్వర్యంలో ఎంపిడిఓ, ఎంపిఓ మండల కేంద్రంలోని గల రైతు వేదికలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పదవిలో ఉండగా మృతి చెందిన పలువురు సర్పంచుల ఆత్మశాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపిటిసిలు, ఎంపిపిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో తమ పంచాయ తీలోని ప్రజా సమస్యలను పరిష్కరించి శక్తి వంచనలేకుండా చేయడం జరిగిందన్నారు. కరోనా మహమ్మారి ప్రభావం ఎక్కువగా ఉన్నా ప్రాణాలకు తెగించి కరోనా బాధితులను రక్షించడం జరిగిందని వారు గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఇంట ...కి శాశ్వత మరుగుదొడ్లు వలే ప్రకృతి వనా ల ఏర్పాటు నిరంతరం పారిశుధ్య కార్యక్ర ...మాలు, మరణించిన వారిని దహన సంస్కారాలు చేయడానికి స్మశాన వాటిక ...లు, భూగర్భ జలాల నిల్వల కోసం ఇంక ...డు గుంతలు ఏర్పాటు మరెన్నో ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు చేసే ఆర్థికంగా ఇబ్బందులు పడినప్పటికీ అభివృద్ధి పనులు నిర్దేశిత సమయంలో పూర్తి చేసినట్లు తెలిపారు. పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు ప్రస్తుత అధికారులు సత్వరమే తమకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపిపి గుమ్మడి గాంధీ మాట్లాడుతూ ప్రజా సవ ...స్యల పరిష్కారంలో సర్పంచు లపాత్ర అభినందనీయమన్నారు. సర్పంచులు మెరుగైన సేవలు అందించి మరెన్నో పదవు లు అధిరోహించాలన్నారు. ఎంపిడిఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజా సేవ చేసే అవకాశం అతికొద్దిమందికి మాత్రమే వస్తుం దని, అలాంటి అవకాశం సర్పంచులకు దక్కినందుకు వారు అదృష్టవంతులన్నారు. అనంతరం ఎంపిఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండల పరిధిలో 23 గ్రామ పంచాయతీల పదవీ కాలంలో క్షేత్ర స్థాయిలో పంచాయతీలో ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరి ంచడంలో ఎంతో కృషి చేశారని అన్నారు. ప్రజా సేవలు అందించిన ప్రజాప్ర ...తినిధులు భవిష్యత్‌లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనం తరం సర్పంచులకు మెమోంటో అందించి శాలువాతో సత్కరి ంచారు. జానపద కళా కారుడు సిద్దెల హు స్సెన్ గ్రామాల్లో సర్ప ంచుల పాత్రను ఉద్దే శించి పాడిన పాట అందరినీ ఆకట్టు కుం ది. ఈ కార్య క్రమంలో తహసీల్దార్ వీర భద్ర ప్రసాద్, ఎంపిఓ వెంకటేశ్వరరావు, ఎం పిటిసిలు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# పదో తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారీ**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త: పదవ తరగతి విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లావిద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారీ అన్నారు. జిల్లాలోని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో ఉన్న పలు ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. సత్యనారాయణపురం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు సెలవుల్లో ఉండటాన్ని గమనించి పదవ తరగతి ఉపాధ్యాయులకు సెలవులు ఇవ్వకూడదని సూచించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల చిన్నమిడిసిలేరు ఉన్నత పాఠశాల, తేగడ ఉన్నత పాఠశాలలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న విధానాన్ని, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. తేగడ, చిన్నమిడిసిలేరు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు హెచ్ఎం, సిబ్బంది తమ ఖర్చులతో స్వయంగా అల్పాహారం అందిస్తున్నందుకు అభినందించారు. ఆయన వెంట జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటర్ సతీష్‌కుమార్, మండల విద్యాధికారి జుంకీలాల్ పాల్గొన్నారు.

# మండలంలోని 24గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు వీరే

అశ్వాపురం,ఫిబ్రవరి01,ప్రభాతవార్త.

మండలంలోని 24గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అల ఆదేశాలు జారీ చేశారు.అమెర్దా పంచాయతీకి అసిస్టెంట్ స్టాటిటిక్స్ ఆఫీసర్ రాజ్యలక్ష్మి,అమ్మగారిపల్లికి ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజీవ్, ఆనందాపురానికి సిడిపిఓ రేవతి,అశ్వాపురంకు ఎంపీడీఓ వరప్రసాద్,బట్టీలగుంపుకు ఏఓ సాయిశంతన్‌కుమార్,చింతిర్యాలకాలనీకి డిప్యూటీ తహశీల్దార్ ఎస్‌కే రషీద్,చింతిర్యాలకు డీఆర్ఓ బి వెంకటేశ్వర్లు,గొల్లగూడెంకు పశు వైద్యాధికారి సరస్వతి,గొందిగూడెంకు విద్యుత్ ఏఈ ఎ శ్రీనివాస్,గొందిగూడెంకొత్తూరుకు సబ్ ఇంజనీర్ మణిదీప్,జగ్గారంకు ఆర్ఐ రాజేశ్వరరావు,కళ్యాణపురంకు ఎఫ్ఆర్ఓ ఎస్ రమేష్,మల్లెలమడుగుకు పీఆర్ అసిస్టెంట్ ఇంజనీర్ బి చక్రధరచారి,మనుబోతులపాడుకు ఏఈఓ బి రమాదేవి,మిట్టగూడెంకు మిషన్ భగీరథ ఏఈ గోపి ప్రశాంత్,మొండికుంటకు తహశీల్దార్ బి స్వర్ణ,నెల్లిపాకకు సూపరింటెండెంట్ పిచ్చేశ్వరరావు,సంద్రలబోడుకు ఇంట్రా ఎబి ఏఈ కిషోర్,సీతారామపురంకు ఆర్ఐ నాగమణి,తుమ్మలచెరువుకు ఎంపీఓ బి శ్రీనివాస్,వెంకటాపురంకు ఏఈఓ లలితకుమారి,ఎలకలగూడెం పంచాయతీకి ఆయుర్వేద వైద్యాధికారి జి అరుణ నేటినుండి బాధ్యతలు స్వీకరించనున్నారు.

## ఈ-కేవైసి ఈ నెల 29 వరకే

పినపాక, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆహార భద్రత కార్డుదారులు ఈనెల 29 లోపు సంబంధిత చౌక ధరల దుకాణాల్లో తప్పనిసరిగా ఈ-కేవైసి పూర్తి చేసుకోవాలని తహసీల్దార్ వీరభద్రప్రసాద్ తెలిపారు. ప్రతి రేషన్‌షాప్‌లో ఈ కేవైసి కోసం తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉచితంగానే ఈకేవైసి చేస్తారని తెలిపారు ఎమ్మెల్సీనన ఓటుకు సైతం దరఖాస్తు చేసుకోని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. డిగ్రీ పూర్తయిన మూడు సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఈనెల 6 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు.

# కొలాబ్ ఫైల్స్ వెబ్‌లో డేటా సురక్షితం






## వెబ్ అప్లికేషన్‌పై అవగాహన సమీక్ష

## అడిషనల్ స్టేట్ ఇన్ఫర్మెటిక్స్ అధికారి ర్యానిల్ జాన్

**ఖమ్మం,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**
కొలాబ్ ఫైల్స్ ఎన్ఐసి వెబ్ ఆప్లీకేషన్ పై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా పని సులభతరం అవడమే కాకుండా డెటా సురక్షితంగా ఉంటుందని, దీనిని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వాడడం వల్ల కార్యాలయాల్లో పని వేగవంతంగా పూర్తి అవుతుందని అడిషనల్ స్టేట్ ఇన్ఫర్మేటిక్స్ అధికారి ర్యానిల్ జాన్, సీనియర్ టెక్నికల్ డైరెక్టర్ రాకేష్‌లు గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశాల మేరకు నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వివిధ శాఖల సిబ్బందికి కొలాబ్ ఫైల్స్ వెబ్ ఆప్లీకేషన్‌పై శిక్షణ నిర్వహించారు. అనంతరం సీనియర్ టెక్నికల్ డైరెక్టర్ కొలాబ్ ఫైల్స్ వెబ్ ఆప్లీకేషన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కొలాబ్ ఫైల్స్ వెబ్ ఆప్లీకేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కొలాబ్ ఫైల్స్ వెబ్ ఆప్లికేషన్‌లో పరిచయ్, జన్‌పరిచయ్ 3యూసర్‌లు పొందుపర్చడం జరిగిందని, పరిచయ్ యూసర్ సింగిల్ సైన్ ఆన్ ద్వారా ఈ మెయిల్ ఐడితో ప్రభుత్వ శాఖల ఫైల్స్ వినియోగంకు సులభతరంగా ఉండటమే కాకుండా ఫైల్స్, ఫోల్డర్స్ మెయిల్స్ చేసే అవకాశం ఉంటుందని, గోప్యంగా ఉంటాయని ఏలాంటి సైబరన హ్యాకింగ్ జరగకుండా సురక్షితంగా ఉంటాయన్నారు. ప్రభుత్వం జారీ చేసిన డిజిటలన ఐడెంటీటీతో పాటు సహాకార డాక్యుమెంటేషన్ వంటి ఆఫీస్ ఈ ఫైలింగ్ ఫైల్స్ విధానంలో ఎక్కువగా ఉపయోగకరంగా ఉంటుం దన్నారు. జనపరిచయ్ ఆప్లీకేషన్ ప్రైవేట్ యూసర్ వన్ స్టాప్ ప్రయాణీకరణ సొల్యూషన్, వినియోగదారు వివరాలు, ఫైల్స్, ఫోల్డర్స్ సృష్టించి, నిర్వహించుకోవచ్చని, పరిశ్రమల అనుకూల ఫార్మెట్‌లకు ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు. కొలాబ్ ఫైల్స్ వెబ్ ఆప్లీకేషన్ శిక్షణ కార్యక్రమాన్ని సద్విని యోగపర్చుకోవాలన్నారు. ఈ శిక్షణా కార్యక్ర ిమంలో ఎన్ఐసి ఐటీ మేనేజర్ విజయ్‌ప్రకాష్, జిల్లా ఇన ిఫర్మెటిక్స్ అధికారి రాంప్రసాద్, జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారిణి అరు ణ, ఎన్ఐసీ సిబ్బంది, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# 10వ తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలి

## 100శాతం ఉత్తీర్ణత సాధించాలి

## పరీక్షల నిర్వహణకు పటిష్ట  చర్యలు తీసుకోవాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్

**ఖమ్మం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**



10వ తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించి 100శాతం ఉత్తీర్ణత సాధనకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధి.కారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్ గురువారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ, మండల విద్యాధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో 10వ తరగతి పరీక్షలపై అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్న దృష్ట్యా విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహణతో పాటు ఏఏ పాఠ్యాంశంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులతో ప్రత్యేక శిక్షణనిచ్చే విధంగా చూడాలన్నారు. విద్యార్థుల్లో పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించాలని వరాఇతో ఉపాధ్యాయులు విద్యార్థులకు సబ్జెక్టులో అర్థం కాని విషయాన్ని గమనించి వారి సందేహాలను నివృత్తి చేసి ప్రోత్సహించాలన్నారు. 100శాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు చొరవ చూపాలన్నారు.

# ఈ నెల 4న బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ సమావేశం

## -మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఈనెల 4వ తేదీన బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ సమావేశం నిర్వహించడం జరుగుతుందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎంపీలు నామా నాగేశ్వరావు, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి, ఎమ్మెల్సీ తాతా మధు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈనెల 4వ తేదీన 3 గంటలకు ఖమ్మం నియోజకవర్గ సమావేశం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయం నందు జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికలు, ఇతర అంశాలపై చర్చించనున్నారని తెలిపారు. కావున ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

# నాగరాజును పరామర్శించిన పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం జిల్లా జైల్ నందు రిమాండ్‌లో ఉన్న బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజును గురువారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కలిసి పరామర్శించారు. వారి వెంట డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్‌లు నాగండ్ల కోటి, కురాకుల వలరాజు, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, బీఆర్ఎస్ లీగల్ సెల్ ప్రతినిధులు కొత్త వెంకటేశ్వర్లు, బిచ్చాల తిరుమలరావు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉచిత ఓట్ ఆన్లైన్ సర్వీస్ కార్యక్రమం ప్రారంభం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ ఉభయ తెలుగు రాష్ట్రాలకు జనరల్ సెక్రటరీ, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు ఆదేశానుసారం ఐఎన్‌టియుసి డిస్టిక్ సెక్రటరీ గజ్జి సూర్యనారాయణ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ మూడవ పట్టణం హార్కార బాయి సెంటర్ రాజీవ గాంధీ విగ్రహ ప్రాంతంలో ఉన్న విఆర్ బాలాజీ నెట్‌లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉచిత ఆన్లైన్ ఓటు నమోదు కార్యక్రమాన్ని మాజీ ఏఎంసీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలవకుంట్ల గోపాల్‌రావు ప్రారంభించి ఆన్లైన్ చేసుకున్న మొట్టమొదట వారికి ఆన్లైన్ రిసిప్ట్‌ను అందజేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్స్ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత ఆన్లైన్ సర్వీస్



అవకాశం ఉంటుందని, ఆధార్ కార్డు జిరాక్స్, ఓటరు కార్డు జిరాక్స్, డిగ్రీ మెమో జిరాక్స్, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో తీసుకొని వచ్చి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈనెల 6వ తేదీ వరకే ఈ అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుములూరి లక్ష్మీనరసింహారావు, పెనుగొండ శ్రీనివాస్‌రావు, సూరినేతి మల్లేశం, పొతగాని రమణ కుమార్, బూర్ల లక్ష్మీనారాయణ రావు, గోపతి సఫియా, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం నగర బీఆర్ఎస్ మహిళా నాయకురాలు కొల్లు పద్మ మావ్వయ్య కొల్లు కృష్ణయ్య, ప్రముఖ న్యాయవాది మల్లాది వాసుదేవ్ తల్లి మల్లాది ప్రభావతి ఇటీవలే మృతి చెందారు. గురువారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసాలకు వెళ్లి వారి కుటుంబాలను కలిసి పరామర్శించారు. కొల్లు కృష్ణయ్య, మల్లాది



ప్రభావతి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి వెంట కార్పొరేటర్‌లు జ్యోతిరెడ్డి, నాగండ్ల కోటి, కురాకుల వలరాజ్, నాయకులు చిరుమామిళ్ళ నాగేశ్వరరావు, మోరంపుడి సాయి, కొడెం తార, ఎడేళ్ళి బిక్షం, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అసమానతలకు ఆజ్యంపోసిన బడ్జెట్

**కొత్తగూడెం, ఫిబ్రవరి 1 – ప్రభాతవార్త:**



కేంద్ర ఆర్థికశాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆర్థిక అసమానతలకు ఆజ్యం పోసే విధంగా ఉందని, ఈ బడ్జెట్‌లో ఆర్థిక అసమాతలను పరిష్కరించేందుకు ఈ బడ్జెట్ ద్వారా ఎలాంటి ప్రయత్నం జరగలేదని జిల్లా సీపీఐ కార్యదర్శి సాబీర్‌పాషా ఆరోపించారు. గురువారం పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ బడ్జెట్‌లో ప్రత్యేకత ఏమీ లేదని, మెరుగైన భవిష్యత్తుకు సంబంధించిన ఎలాంటి వాగ్దానాలు లేవని, వచ్చే పూర్తి బడ్జెట్‌లోనైనా వీటిపై కేంద్రం దృష్టి సారించాలన్నారు.




# జనక్‌ప్రసాద్ దిష్టి బొమ్మదగ్ధం విచారకరం

**-మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ నాయకులు జాన్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి1 :*

మణుగూరు ఏరియాలో ఇటీవల కొందరు ఐఎన్‌టీయూసీ నాయకులు యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం విచారకరమని ఏరియా ఐఎన్‌టీయూసీ సీనియర్ నాయకులు వెలగపల్లి జాన్ అన్నారు. ఆయన గురువారం విఏకర్లతో మాట్లాడారు. ఈనెల 26న అన్ని కమిటీలు రద్దు చేసినట్లు యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ప్రకటించి ఆతర్వాత వెంటనే మళ్లీ కొత్తగా టీబీజీకేఎస్ నుంచి వచ్చినవారితో మరో కమిటీ ప్రకటించడంతో ఆగ్రహంతో దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగిందని ఇది ఎంతో దురదృష్టకరమైన సంఘటన



అన్నారు. కొందరు రెచ్చగొట్టినందున ఏరియాలో దిష్టబొమ్మను దహనం చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పొరపాటు మరల జరగదని అన్నారు. కొత్త కమిటీ ప్రకటించ డంలో స్థానిక నాయ కులు సెక్రటరీ జనర ల్‌ను తప్పుదోవ పట్టించారని ఆయన తెలిపారు.

## ఆత్మీయ సన్మానోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 1:*



మణుగూరు మండలం సమితిసింగారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో గురువారం పాలకవర్గ సభ్యులకు పంచాయితీ ప్రజలు ఆత్మీయ సన్మానోత్సవ కార్యక్రమన్ని నిర్వహించారు.తొలుత సర్పంచ్ బచ్చల భారతితో పాటు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం అధికారులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ అన్ని రకాలుగా గ్రామ పంచాయతీని పాలకవర్గ సభ్యులు అభివృద్ధి పర్చారని అన్నారు. కరోనా కష్ట కాలంలో పాలకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి అనేక రకాల సహాయ సహకారాలు అందించారని అన్నారు. మణుగూరు జడ్పీటీసీ పొశం నర్సింహారావు, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో పి. వెంకటేశ్వరరావు, పుచ్చకాయల శంకర్, చెన్నకేశవులు, వెంకటసోములు, తాతా మాధవి, స్రవంతి, ప్రవీన్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 5 నుంచి బీజేపీ గావ్ చలో

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి1 :*



ఈనెల 5నుంచి 8 వరకు బీజేపీ ఆధ్వర్యంలో గావ్ చలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆపార్టీ నాయకులు గవ్ చలో కన్వీనర్ ముత్యాల వెంకటేశ్వర్లు, కో- కన్వీనర్ ఈసాల వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం స్థానిక బీజేపీ కార్యాలయంలో గావ్ చలో కార్యక్రమంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతి బూత్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు బస చేసి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రజా సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 5 నుంచి 8 వరకు గావ్ చలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో పట్టణ అద్యక్షులు లింగపల్లి రమేష్, చిర్రా సరస్వతి, మీసాల దుర్గారావు, ఎరోజు నాగమణి, బీర రమేష్, బోగే చందర్‌రావు, వెంకన్న, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భారజల కర్మాగార ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ సొసైటీ సంఘం ఎన్నిక

*అశ్వాపురం,ఫిబ్రవరి01,ప్రభాతవార్త.*

భారజల కర్మాగార ఆఫీసర్స్ టెక్నికల్ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ సొసైటీకి గురువారం జరిగిన ఎన్నికలలో అధ్యక్షులుగా కె శివరామకృష్ణ ఉపాధ్యక్షులుగా కె శ్రావణ్‌కుమార్ కార్యదర్శిగా సోమేశ్వర్ కోశాధికారిగా పి వాసు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.నూతనంగా ఎన్నికైన సంఘసభ్యులకు భారజల కర్మాగార ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు రాముల రవీందర్ వేణుగోపాల్ పెంటి సురేష్ నాగభూషణం శుభాకాంక్షలు తెలిపారు.




## 3న నిర్వహించే సన్నాహక సభను విజయవంతం చేయాలి

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల సోమయ్య**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కరకగూడెం మండలానికి చెందిన ప్రజా ప్రతినిధిలు,ముఖ్య కార్యకర్తలతో గురువారం స్థానికి కార్యలయంలో నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల సోమయ్య మాట్లాడుతూ.. ఈ నెల 3వ తేదీన మణుగూలో పట్టణంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,పినపాక మాజీ శాసన సభ్యులు రేగా కాంతారావు అద్యక్షతన జరుగు పినపాక నియోజకవర్గ సన్నాహక సమావేశానికి ముఖ్యఅతీధిగా మాజీ ఆర్ధిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు హాజరవుతారని మండలం నుండి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బుడగం రాము, పోగు వెంకటేశ్వర్లు, కొంపెల్లి పెద్దరామలింగం,కొమరం రాంబాబు, సారా సాంబయ్య, బైరిషెట్టి చిరంజీవి,చిట్టి సతీష్,పాయం నర్సింహారావు, చిట్టిమళ్ల ప్రవీణ్,తధితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కోదండరామ్‌ను కలసిన టీజేఎస్ నాయకులు

*అశ్వాపురం,ఫిబ్రవరి01,ప్రభాతవార్త.*



తెలంగాణ ఉద్యమ రథసారధి అమరవీరుల ఆకాంక్షల ఆశాజ్యోతి తెలంగాణ జన సమితి పార్టీ చీఫ్ ప్రొఫెసర్ కోదండరామ్‌ను టీజేఎస్ నాయకులు గురువారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ కోటాలో ఎంపికైన ప్రొఫెసర్ కోదండరామ్ సియాసత్ దినపత్రిక ఎడిటర్ అమీర్ అలీఖాన్‌ల ప్రమాణ స్వీకారాన్ని బీఆర్ఎస్ నాయకులు కోర్టుద్వారా అడ్డుకున్న విషయాలపై చర్చించారు. కోదండరామ్‌ను కలసినవారిలో టీజేఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి ఇతర నాయకులు మోర రవి వెంకన్న కిషన్ వున్నారు.

## కోటగుళ్లలో భూపాలపల్లి సిఐ దంపతుల పూజలు

*గణపురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో గురువారం భూపాలపల్లి సిఐగా నూతనంగా నియమితులైన దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్-లక్ష్మీ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు నరేష్ వారిని సాదరంగా ఆహ్వానించి అర్చన అభిషేకం నిర్వహించిన అనంతరం సీఐ దంపతులను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటా

**-సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత-మోహన్ రెడ్డి**

*కాళేశ్వరం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*



కాళేశ్వరం మేజర్ గ్రామ పంచాయతీలో గురువారం గ్రామ పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో సర్పంచ్ వసంత-మోహన్ రెడ్డిలకు సన్మాన సభ కార్యక్రమంను నిర్వహించారు. సిబ్బందితో పాటు పలువురు శాలువాతో సన్మానించి వారు చేసిన సేవలను కొనియాడారు. సర్పంచ్ మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా గ్రామ ప్రజలకు సేవచేసే భాగ్యం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని, గడిచిన ఐదు సంవత్సరాలలో బాధ్యతలు సక్రమంగా నిర్వహించడానికి సహకరించిన అధికారులకు, మీడియా ప్రతినిధులకు, గ్రామస్థులకు కృతజ్ఞతతో రుణపడి ఉంటామని అన్నారు. కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్త కామిడి రాంరెడ్డి, కాంగ్రెస్ సీనీయర్ నాయకులు గందెసిరి సత్యనారాయణ, వార్డు సభ్యులు లేతకరి రవి, గోరె శ్రీకాంత్, బందెల సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ సుంకరి సతీష్, బండి శ్రీనివాస్, కారోబర్ సాయి, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామానికి సేవ చేయడం అదృష్టం

**-సర్పంచ్ గండ్ర ఆగంరావు**

*గణపురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

గ్రామానికి సేవ చేయడం అదృష్టమని పుట్టిన ఊరికి సర్పంచ్‌గా సేవ చేయడం తన అదృష్టమని సర్పంచ్ ఆగంరావు అన్నారు. గురువారం బుద్దారం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన వేడుకలు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదు సంవత్సరాలు సర్పంచ్‌గా తనపాలన కొనసాగడానికి సహకరించిన వార్డు సభ్యులకు, ప్రజలకు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బుద్దారం గ్రామాభివృద్ధిలో దూసుకుపోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తన హయంలో పల్లె ప్రకృతి వనాలు డంపింగ్ యార్డ్ ఎడ్యూకేషన్ షెడ్డు స్మశాన వాటిక తదితర అభివృద్ధి పనులను చేసినట్లు ఆయన వివరించారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని, అందకు అందరం కలిసికట్టుగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, ఉపసర్పంచ్ రవీందర్, పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, వార్డు సభ్యులు సుజాత-సురేష్, కిరణ్, మాల భద్రయ్య, కొవ్వూరి భద్రయ్య, తుర్రి చంద్రమ్మ, బొచ్చు స్వప్న, శంకర్, విజయ, కొండల్, కొంతం రామా, గణపతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ వర్గాలకు ఊరట

**- ఆచార్య బి.సురేష్‌లాల్**

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :*
2024-25సంవత్సరానికి గాను ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను లోకసభలో ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ వరుసగా ఆరవసారి ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో కార్పోరేట్ పన్నును 30శాతం నుంచి 22శాతానికి తగ్గించడం వల్ల కార్పోరేట్ వర్గలకు మేలు చేకూర్చిందని యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ అర్థశాస్త్ర విభాగపు అధిపతి ఆచార్య బి.సురేష్‌లాల్ అభిప్రాయం వ్యక్తంచేశారు. లక్పతి దీదీ పథకం కింద గత ఆర్థికసంవత్సరంలో రెండుకోట్లు వెచ్చించిన బడ్జెట్ ఈ ఆర్థికసంవత్సరంలో మూడుకోట్లు పెంచడంవల్ల మహిళలకు స్వయం సమృద్ధితోపాటు మరింత ఆర్థికసహకారం అందడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈబడ్జెట్‌లో నాలుగు ప్రధాన అంశాలకు ప్రాధానయత ఇవ్వడం జరిగిందని అందులో మొదటిది రైతులకు, రెండవది మహిళలకు, మూడవది యువతకు, నాల్గవది సామాన్య ప్రజలకు ప్రాధాన్యత ఇచ్చేటట్టు బడ్జెట్ రూపకల్పన చేశారని సురేష్‌లాల్ తెలిపారు.

**-భూమిపై ప్రజలు ఆకాశంపైబడ్జెట్..:**

**కామర్స్ అధ్యాపకుడు బైరి నిరంజన్ శ్రీనివాస్**

నిర్మల సీతారామన్ పార్లమెంట్ హాలులో ఆర్థిక శ్వేతపత్రం సమర్పిస్తున్న సమయంలో ప్రతీ వ్యాక్యానికి ప్రధానితో సహా ఎన్‌డీఏ సభ్యులంతా బల్లలు చరిచినప్పుడు దేశ ప్రజలు ఈ బడ్జెట్‌పేద మధ్య తరగతి అనుకున్నారు. తీరా చూస్తే ఈబడ్జెట్ ఆకాశంలో విహరించిందని, ఆకాశంలో ప్రయాణించే వారికి సవులతుల గురించి వల్లవేసింది కానీ భూమిపై తిరిగే ప్రజల గురించి పట్టు మని పదినిముషాలు మాట్లాడలేదన్నారు. మొత్తానికి బడ్జెట్ సగటు జీవికి ఉపయోగపడే గ్రామీణ ఉపాధిహామీ పథకానికి మొదటిసారి మోడీ ప్రభుత్వం 86వేల కోట్ల రూపాయలు పైగా కేటాయించడం మంచి పరిణామం అన్నారు. ఇది ఉపాధిహామీకి బలం ఇచ్చే అంశం కానీ ఉపాధి కల్పనకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వ్యూహం రూపొందించకపోవడం బాధాకరం అన్నారు.

**- గత బడ్జెట్‌కు కొనసాగింపు..:**

**అర్థశాస్త్ర అధ్యాపకులు డా.తిరునహరి శేషు**

లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ గత బడ్జెట్‌కు కొనసాగింపుగానే ఉందని, 47లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతులు, మహిళలు, యువత పేదలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు కనిపిస్తుందన్నారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రాధాన్యతలను బడ్జెట్ ప్రసంగంలో చెప్పినట్లుగా ఉంది కానీ కొత్తనిర్ణయలు పెద్దగా లేవనే చెప్పాలని, ఈ బడ్జెట్‌లో ఉపాధిహామీ పథకానికి 86వేల కోట్లు పేదలకు రెండుకోట్ల గృహాలు కట్టించాలని నిర్ణయం ఆహ్వానించదగినవి అన్నారు.ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన కింద రైతులకు ఇచ్చేపెట్టుబడి సహాయం పెంచుతారని ఆశించినా బడ్జెట్‌లో ఆవిధమైన ప్రకటన లేకపోవడం నిరాశ కలిగించిందని అర్థశాస్త్ర అధ్యాపకులు తెలిపారు.

# శ్రామిక మహిళలు హక్కుల సాధనకు ఉద్యమించాలి

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*
శ్రామియ మహిళ హక్కులపై కేంద్ర బిజెపి ప్రభుత్వం దాడి చేస్తుందని, కనీస వేతనాలు నిరుద్యోగం, అధిక ధరల వంటి సమస్యలతో దేశంలో ప్రజాదోపిడికి గురి చేస్తుందని ఈ వినాశకర విధానాలకు ప్రతిఘటనగా 24 ఫిబ్రవరి 16వ దేశవ్యాప్త సమ్మె- గ్రామీణ భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని సిఐటియు జాతీయ కార్యదర్శి ఏఆర్‌సింధు అన్నారు. బాలకొండ బాలవికాస్‌లో జరిగిన జాతీయ సమావేశంలో పిలుపునిచ్చారు. 2024 మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విస్తృతంగా పని ప్రదేశాలన్నిటిలోనూ జరపాలని కోరారు. ముఖ్యంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం



శ్రామిక మహిళ జీవితాలను ప్రభావితం చేస్తున్న సమస్యలను పక్కదారి పట్టించేందుకు హిందూ మతతత్వవాదాన్ని, భావోద్వేగాలను, వైషమ్యాలను పక్కదారి పట్టించేందుకు హిందూ మతతత్వ వాదాన్ని, భావోద్వేగాలను వైషమ్యాను రెచ్చకొడుతున్నదదని, మనువాదంలో మహిళల హక్కులను భంగం కలిగిస్తున్నదని ఈ పరిస్థితుల్లో గరిష్ట ఐక్యతతో భవిష్య పోరాటాలకు సిద్ధం కావాలని శ్రామిక మహిళలకు పిలుపు నిచ్చారు. నర్సికొట్టే అమ్మ అధ్యక్షతన జరిగిన సమవేశంలో సిఐటియు జాతీయ అధ్యక్షురాలు కే.హేమలత, సిఐటియు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ తపన్‌సేన్, తాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగుల భాస్కర్, రాష్ట్ర కార్యదర్శులు జె.వెంకటేష్, రాగుల రమేష్, తెలంగాణ రాష్ట్ర శ్రామిక మహిళా నాయకులు ఎస్‌వి.రమ, పి.జయలక్ష్మి, హనుమకొండ సిఐటియు జిల్లా ఆఫీసర్ బేరర్స్ టి.ఉప్పలయ్య, గాదె ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యారంగాన్ని పరిరక్షించాలి

*లింగాలఘణపురం, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :*
రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యరంగాలను పరిరక్షించాలని టీపీటీఎఫ్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు యెనగందుల వజ్రయ్య, జిల్లా కార్యదర్శి ఉప్పల శ్రీహరి కోరారు. మండలకేంద్రంలో రాష్ట్ర ద్వితీయ మహాసభల గోడపత్రిక, మండల నోడల్ అధికారి విష్ణుమూర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, మండల బాధ్యుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులన్నింటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 317బాధిత ఉపాధ్యాయులకు సత్వర న్యాయం చేయాలని కోరారు. ఈనెల 11, 12తేదీలలో



ఖమ్మంలో జరిగే రాష్ట్ర ద్వితీయ విద్యా, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గణేష్, కార్యదర్శి శివకుమార్, పర్వాతాములు, ప్రవీణ్‌కుమార్, రాములు, సత్యానారాయణ, నర్సింహారావు, నరేందర్, శ్రీనివాస్, సంపతయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ పాలకవర్గానికి ఘనంగా సన్మానం

*రఘునాథపల్లి, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :*
సర్పంచ్, వార్డుసభ్యులు అధికారం చేపట్టి గురువారం నాటికి పంచాయతీ పాలకవర్గం పదవీకాలం ఐదుసంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలకేంద్రంలోని కమ్యునిటి హాల్ వద్ద జీపీ సెక్రటరీ కవిత అధ్యక్షతన ఏర్పాటు చేసిన జీపీ పాలకవర్గం వీడ్కోలు కార్యక్రమానికి సర్పంచ్ పోకల శివకుమార్, వార్డుసభ్యులు, కోఆప్షన్ సభ్యులు, గ్రామస్తులు, యువకులు పాల్గొనగా గ్రామపంచాయతీ సెక్రటరీ కవిత, ఎంపీటీసీ పెర్ని ఉష, సర్పంచ్‌వార్డుసభ్యులు, కోఆప్షన్ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం అందించి మెమెంటోలు అందించి వీడ్కోలు పలికారు.



అనంతరం మండల ఆర్యవైశ్యసంఘం నాయకులు కూరెల్లి ఉపేందర్ ఆధ్వర్యంలో సర్పంచ్ శివకుమార్‌ను శాలువాతో సన్మానించారు.




## ఉత్పత్తి లక్ష్య సాధనలో ఇల్లందు ముందజ : జీఎం



*ఇల్లందు,అర్బన్,ఫిబ్రవరి, ప్రభాతవార్త1:*
బొగ్గు ఉత్పత్తిలో ఇల్లందుకు నిర్ధేశించిన లక్ష్యన్ని సాధించినట్లు ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు.ఈ మేరకు వారి కార్యాలయంలో ఏర్పాటు చేసినవిలేకరుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ,జనవరి నెలలకు గాను సంస్థ నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 4.80లక్షల టన్నులగాను,4.74లక్షల టన్నులు సాధించినట్లు తెలిపారు.ఈ బొగ్గును రొడ్డు,రైల్వే మార్గాల ద్వార రవాణ చేసామన్నారు.భవిష్యత్తులో సైతం నర్ధేశించిన లక్ష్యాన్ని అధికమించేందుకుకార్మికలు,అధికారులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఇదిఇలా ఉండగ జనవరి నెలలో ఏరియా అధ్వర్యంలో చేపట్టిన వేల్ఫేర్ కార్యాక్రమాలనువివరించారు.దీనికి తోడుగా భవిష్యత్తులో చేపట్టబోవు కార్యక్రమాలపై చర్చించారు.ఈ సమావేశంలో ఏజీఎం గిరిధరరావు,డీజీఎం పర్సన్ జీవి మోహన్‌రావు,డాక్టర్ మల్లారెడ్డి,పర్సన్ ఆధికారి సాయిస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పై చర్యలు తీసుకోవాలని ధర్నా



*ఇల్లందు,అర్బన్,ఫిభ్రవరి, ప్రబాతవార్త1:*
సింగరేణి పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయడు విద్యార్థినిల పట్ల వ్యవహరిస్తున్న తీరు ఖండించి అతని చర్యలు తీసుకోకుండా అయననువెనుకేసుకోని వస్తున్న ప్రధానోపాధ్యాడు పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం పాఠశాలఎదుట ధర్నా నిర్వహించారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఉండాలంటే అ ఉపాధ్యాయుడిని,అయనకు సహకరిస్తున్న వ్యక్తులతోపాటు,అ ఉపాధ్యాడికి అండగా నిలుస్తున్న యునియన్ బాధ్యలపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులుసిద్దు,సాయిరెడ్డి,భయ్యా అభిమన్యూ,గణేష్‌లు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో హన్మకొండ వాసి

*ప్రభాతవార్త- బాలసముద్రం:*
డిల్లీలోని ఎర్రకోటలో జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో హన్మకొండ పట్టణం కొత్తూరు పోచమ్మగుడికి చెందిన పాశికంటి సతీష్‌కుమార్ కూతురు శ్రేష్ట పాల్గొ న్నారు. హన్మకొండ ఎర్రగట్టులోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్సీ డిపార్ట్మెంట్‌లో చదువుతున్న శ్రేష్ట పరేడ్‌కు ఎంపికయిన వారిలో పిన్న వయస్కురాలు.

## కేయూ రిజిస్ట్రార్ ఆచార్యపి.మల్లారెడ్డికి సన్మానం

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :*
కేయూ క్యాంపస్ నందు తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోరం (టీజీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు, యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగుశాఖ అధ్యక్షులు డా.చిర్రరాజుగౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా రిజిస్ట్రార్‌గా నియమింపబడ్డా ఆచార్య పి.మల్లారెడ్డి కి శాలువ పుష్పగుచ్ఛంతో కేయూ అధ్యాపకులు సన్మానం చేశారు.కార్యక్రమంలో డాక్టర్ కర్రె సదాశివ్, డా.తండా నాగయ్య, డా.ఆగపాటి రాజ్‌కుమార్, డా.బాలకృష్ణ, డా.భిక్షపతి, జితేంద్ర, మదన్‌బోస్ తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి పోటీలో సత్తా చాటిన "గీతాంజలి" విద్యార్థులు



*దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:*

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత నెల 27న మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకీ పోటీల్లో గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. మేడిది వెంకటపూర్ణ జ్ఞాపిక, మారకాని మైథిలి, పురుశెట్టి రామ్ చరణ్‌లు ప్రథమ స్థానం సాధించారు. వీరు ఫిబ్రవరి 3న కొత్తగూడెం వివేక వర్ధిని డిగ్రీ కళాశాలలో నిర్వహించే జిల్లా స్థాయి చెకుముకీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ మేడిది వెంకటరత్నం తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థినీ , విద్యార్థులను ఎంఈవో కె. లక్ష్మీ, పాఠశాల ప్రిన్సిపల్ వెంకట రత్నం, ఉపాధ్యాయులు అభినందించారు.

## పది విద్యార్థులకు అల్పాహారం ప్రారంభం



*దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:*

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు అల్పాహారం కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయురాలు పి. ఉషారాణి, ఎస్ఎంసి చైర్మన్ పాకనాటి శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి ధార మల్లిఖార్జునరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి మాట్లాడుతూ విద్యార్దినీ, విద్యార్థుల తల్లిదండ్రుల సహాయ, సహకారంతో, అలాగే దాతల సహాయ, సహకారాలతో విద్యార్థులకు అల్పాహారం కార్యమ్రాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన వైస్ ఎంపిపి ధార మల్లిఖార్జునరావు మాట్లాడుతూ వాసవి లయన్స్‌క్లబ్ తరుపున, మరియు నా సహాయార్ధం వంతు, అలాగే దాతల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినీ, విద్యార్దుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## టిఎస్ఆర్‌టిసి అద్దె బస్సు డ్రైవర్ల సమ్మె

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

హనుమకొండ టిఎస్ఆర్టీసీలో పనిచేస్తున్న అద్దె బస్సు డ్రైవర్లు 200 మంది మెరుపు సమ్మె ప్రకటించారు. గత నెల రోజులుగా అద్దె బస్సు ఓనర్లతో తమ గోడు చెప్పుకున్న ఎటువంటి ఫలితం లేదని తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మె చేయవలిసి వస్తుందని తెలియజేశారు. వరంగల్ హెడ్ క్వార్టర్ ఉన్నటువంటి హనుమకొండ డిపో వరంగల్ వన్ డిపో, వరంగల్ టూ డిపోలకు చెందిన అద్దె బస్సు డ్రైవర్లు ఈ సమ్మెలో పాల్గొన్నారు. వారి ప్రధాన డిమాండ్ ఏమనగా ఇప్పటి వరకు వారిని ఆర్డినరి బస్సులలో 16వేల జీతం ఇస్తున్నారని తెలియజేశారు. అయితే పెరుగుతున్న ధరల దృష్ట్యా జాతాలు సరిపోవట్లేదని గత కొంతకాలంగా యూనియన్ నాయకులు అద్దె బస్సు ఓనర్లతో చర్చలు జరిపిన ఫలితం లేకపోవడంతో ఈ సమ్మె చేయవలసి వస్తుందని అన్నారు. ఈ రోజు సమ్మెలో ఒక షిఫ్ట్ వాళ్లం సుమారు 300 మంది డ్రైవర్లు ఈసమ్మెలో పాల్గొన్నారు. మరింత ఉదృతం కాకముందే సమస్యలు పరిష్కరించాలని లేనిచే ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అన్ని డిపోలలో బస్సులు ఎక్కడికక్కడ నిలిపివేసి సమస్య సాధన కోసం పోరాటం చేస్తానని వారు తెలిపారు.

## ఇంటర్ యూనివర్శిటీకి బెస్ట్ ఫిజిక్ టీం ఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :*

ఈనెల 3, 4తేదీల్లో కేరళలోని క్యాలికాట్‌లోని క్యాలికాట్ యూనివర్శిటీలో జరుగు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ బెస్ట్ ఫిజిక్(పురుషుల) టీంను ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ క్రీడా కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో హన్మకొండ వాగ్దేవి డిగ్రీ కాలేజీ నుంచి నిహాల్‌సింగ్, మంచిర్యాల ఎంఐఎంఎస్ డిగ్రీ అండ్ పీజీ కాలేజీనుంచి కె.నితీష్ ఉన్నట్లు వీరికి మేనేజర్‌గా హన్మకొండ వాగ్దేవి డిగ్రీ కాలేజీ పీడీ పి.కిషన్ వ్యవహరిస్తారని తెలిపారు.

## స్టాఫ్ నర్స్ కొలువు సంపాదించిన పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ కుమార్తె

*అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*



అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ కుమార్తె వేలేటి ఉషారాణి నర్సిర్ ఆఫీర్‌గా సలెక్ట్ అయ్యారు. చిన్నప్పటి నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న ఉషారాణి ఇంటర్ అనంతరం మమత కళాశాలలో బిఎస్సీ నర్సింగ్ పూర్తి చేసి అక్కడే అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేసింది. తాజాగా ప్రకటించిన స్టాఫ్‌నర్స్ తెలంగాణ రాష్ట్ర కొలువులో ఉద్యోగం సంపాదించింది. ఇదిలా ఉండగా ఉషారాణి భర్త గద్దల అశోక్ కుమార్ ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఎస్ఐ కొలువుకు సలెక్ట్ కావడం గమనార్హం.

## పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్‌ల కేటాయింపు

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను కేటాయిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మండలంలోని 30 గ్రామ పంచాయతీలు సంబంధించిన ప్రత్యేక అధికారులను కేటాయించారు. మండలంలోని బచ్చువారిగూడెం, గుమ్మడవల్లి, కోయరంగాపురం పంచాయతీలకు మండల వ్యవసాయ అధికారి వై నవీన్, అచ్యుతాపురం, మద్దికొండ పంచాయతీలకు మిషన్ భగీరధ ఎఇ లక్ష్మి, పాత రెడ్డిగూడెం, తిరుమలకుంట పంచాయతీలకు ఇరిగేషన్ ఎఇ కృష్ణ, అనంతారం, గాండ్లగూడెం,మల్లాయిగూడెం పంచాయతీలకు ఐటిడిఎ డిఇఇ రామిరెడ్డి, గుర్రాలచెరువు, పాత అల్లిగూడెం పంచాయతీలకు డిప్యూటి తహాశీల్దార్ సుచరిత, అశ్వారావుపేట పంచాయతీకి డవిజనల్ పంచాయతీ ఆఫీసర్ రాజీవ్‌కుమార్, రామన్నగూడెం, వేదాంతపురం పంచాయతీలకు ఎఫ్ఆర్ఓ మురళి, కన్నాయిగూడెం, కావిడగుండ్ల పంచాయతీలకు హార్టికల్చర్ ఆఫీసర్ సందీప్, ఆసుపాక, నారాయణపురం, నారంవారిగూడెం పంచాయతీలకు ఎంపిఓ సీతారామరాజు, వినాయపురం, కొత్తమామిళ్ళవారిగూడెం, ఊట్లపల్లి పంచాయతీలకు ఎంపిడిఓ శ్రీనివాసరావు, జమ్మిగూడెం, కేశప్పగూడెం పంచాయతీలకు నయిబ్ తహాశీల్దార్ సిహెచ్ రామకృష్ణ, పేరాయగూడెం, నారంవారిగూడెం కాలనీ పంచాయతీలకు తహాశీల్దార్ కృష్ణప్రసాద్, మొద్దులగూడెం, నందిపాడు, దిబ్బగూడెం పంచాయతీలకు పశువైద్యాధికారిని డాక్టర్ స్వప్న ప్రత్యేక అధికారులకు నియమింపబడ్డారు.

## సొసైటీ చైర్మన్ తీర్దాల చిదంబర్‌రావు పై అవిశ్వాస నోటీస్ 12మంది డైరెక్టర్ల సంతకాలు పరిశీలన





*కామేపల్లి,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :*

కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు తీర్దాల చిదంబరరావుపై 12మంది డైరెక్టర్లు అవిశ్వాస నోటీసును కోపరేటీవ్ బ్యాంక్ జిల్లా అధికారులకు గురువారం అందజేశారు. దీంతో సంబంధిత జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేంసూరు కోపరేటీవ్ బ్యాంక్ అసిస్టెంట్ రిజిస్ట్రర్ కె కిషోర్ కామేపల్లి బ్యాంకును సందర్శించి ఆవిశ్వాస నోటీస్ ఇచ్చిన డైరెక్టర్ల సంతకాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.... చైర్మన్ తీర్దాల చిదంబరరావుపై అవిశ్వాసం కోరుతూ 12మంది సొసైటీ డైరెక్టర్లు లిఖితపూర్వకంగా నోటీస్ అందజేశారు. జిల్లా సహకార శాఖాధికారి విజయకుమారికి అందజేశారు. మొత్తం సొసైటీ పరిధిలో 13మంది డైరెక్టర్లు గాను 12మంది డైరెక్టర్లు చైర్మన్‌పై తిరుగుబావుటా ఎగురవేశారు. వైస్ చైర్మన్ కాట్రాల రోశయ్యతో పాటు డైరెక్టర్లు పుచ్చకాయల వీరభద్రం, ములకలపల్లి కరుణ, దేవండ్ల యాదగిరి, సకినాల పద్మ, దొంగల వెంకటనర్సయ్య, తుమ్మలపల్లి వీరయ్య, హట్కర్ లక్ష్మి, పింగళి నాగభూషణం, భూక్యా జైత్రాం, భట్టు పెట్యా, గుజ్జర్లపూడి రాంబాబ పాల్గొన్నారు. చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కాగా, అవిశ్వాసం ప్రకటించిన 12మందిలో 5గురు సైతం బీఆర్ఎస్ పార్టీ నాయకులే కావడం గమనార్హం. అసిస్టెంట్ రిజిస్ట్రర్ కిషోర్ నిర్వహించిన సంతకాల పరిశీలన కార్యక్రమంలో చైర్మన్ చిదంబరరావు మినహా మిగిలిన 12మంది డైరెక్టర్లు కూడా హాజరయ్యారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సంతకాల పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. పరిశీలన నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు నివేధించి తదుపరి కార్యక్రమాన్ని నిబంధనల మేరకు కొనసాగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో గాదె నాగయ్య, బ్యాంకు సిబ్బంది సత్యనారాయణ, ఎన్నమాల శ్యామ్, వంకాయల లక్ష్మయ్య పాల్గొన్నారు.




## ఆదర్శ టైలరింగ్ వర్కర్స్ నూతన కమిటీ ఎన్నిక



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట ఆదర్శ టైలరింగ్ వర్కర్స్ నూతన కమిటీ ఎన్నిక గురువారం జరిగింది. స్థానిక సంతప్రాంగణంలో జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షులుగా కూనా శ్రీనివాస్, సెక్రటరీగా విత్తం శ్రీలక్ష్మి ఎన్నికయ్యారు. అదే విధంగా ఉపాధ్యక్షునిగా పాత్రుని అప్పారావు, జాయింట్ సెక్రటరీగా కొనకళ్ళ శ్రీనివాస్, కోశాధికారిగా అధికార్ల నాగరాజు, కమిటీ సభ్యులుగా ఎన్ సత్యప్రసాద్, దేగల సుజాత, గుర్రాల స్వప్న, షేక్ మైబూబీ నియామకం కాబడ్డారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు పచ్చా సత్యనారాయణ, ఆరేపల్లి సాంబశివరావు, ఎస్‌కె మౌలాలి, జి సమ్మయ్య, వేముల భగవన్నారాయణ, తాడేపల్లి సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్‌కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*

కేంద్రప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వ అవలంభిస్తున్న కార్పొరేట్ మతోన్మాద విధానాలను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 16న జరుగు దేశవ్యాప్త సమ్మెలో గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొనాలని అన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని, మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో పరిష్కారం కాని ఇఎస్ఐ పిఎఫ్ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆరు గ్యారెంటీ పథకంలో పంచాయతీ కార్మికులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు వరలక్ష్మి, రాణి, దుర్గమ్మ, లక్ష్మి, స్వప్న, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి దిష్టితీసిన బిఆర్ఎస్ శ్రేణులు

*అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*



మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీకి వస్తున్న సందర్భంగా మండల కేంద్రం అశ్వారావుపేటలో బిఆర్ఎస్ శ్రేణులు ఆయన చిత్రపటానికి గుమ్మడికాయతో దిష్టితీసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం శ్రమించడం జరుగుతుందని అన్నారు. నాడు అధికారంలో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. నేడు అనేక సంక్షేమ పథకాలు కొనసాగేలా ప్రజల పక్షాన నిలబడి కెసిఆర్ ఆధ్వర్యంలో పోరాటం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, మోహన్, సోమిని ధర్మ, వెంకన్నబాబు, కాంతారావు, బాలు, జోసఫ్, ముకుందరావు, గణేష్, శివ, హుస్సేన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.




# పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేశా

### 18 సీసీ రోడ్లు తోపాటు లక్షలాది రూపాయలతో అభివృద్ధి పనులు

**కారేపలి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా తాను పాలకవర్గం పని చేశామని లక్షలాది రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు భాగ్యనగర్ తండా గ్రామ సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్ అన్నారు సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో గురువారం సర్పంచి పాలకవర్గం సభ్యులకు స్థానికులు పంచాయతీ సిబ్బంది నాయకులు ఘనంగా శాలవాలు కప్పి సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్థానిక ప్రజలు వార్డు సభ్యులు అన్ని రాజకీయ పార్టీల సహకారంతో అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు ఐదు సంవత్సరాల పాలనలో 18 సీసీ రోడ్లతో పాటు ఇతర పనులు పూర్తయ్యాయన్నారు సర్పంచి పదవీకాలంలో అన్ని రాజకీయ పార్టీల వార్డు సభ్యులు అందించిన సహకారం మరువలేనిది అన్నారు గ్రామపంచాయతీ కార్యాలయం పెండింగ్ పనులు పూర్తి చేయడంతో పాటు పల్లె దవాఖాన



నిర్మాణం విద్యుత్ సబ్స్టేషన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకోచ్చామన్నారు వివిధ అభివృద్ధి పనుల కోసం అధికారుల ఆదేశానుసారం చేసిన పనులకు సంబంధించి 21 లక్షల రూపాయలు పెండింగు బిల్లు తనకు రావాల్సి ఉందని తెలిపారు మన ఊరు మనబడి పథకం కింద పాఠశాలలో 15 లక్షల రూపాయలు వ్యయంతో పూర్తి చేసామని తెలిపారు దానికి సంబంధించి 4 లక్షల రూపాయలే వచ్చాయని మిగతా 11 లక్షల రూపాయలు పెండింగ్ బకాయి రావాల్సి ఉందన్నారు ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము గుగులోతు సురేష్ చేయకుండా నిధుల సమీకరణ చేసి పనులను పూర్తి చేశాను అన్నారు. తాను తన పాలనలో అర్హులైన పలువురుకు పించన్లు మంజూరు అయ్యేలా చూశాను అన్నారు పంచాయితీపనుల



విషయాల్లో కార్యదర్శి అందించిన సహకారం మరువలేనిది అన్నారు ప్రజా క్షేత్రంలోనే ఉంటానని అభివృద్ధి పనులకు తాను ఎప్పుడూ సహకరిస్తానని గ్రామస్తులు తనకు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీటిసి వాంకుడోత్ జగన్ నాయక్ గుగులోత్ సురేష్ పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు గుగులోత్ నీల భూక్యా పద్మ వాంకుడోత్ సక్రు గుగులోత్ లింగ తేజావత్ రోజా భానోత్ హనుమ గుగులోత్ రవి దశనియా అరుణ భూక్యా అరుణ పంచాయతీ సిబ్బంది రామదాసు దాసు గణేష్ హేమ చందు రమేష్ అంగన్వాడి టీచర్లు సుజాత హేమలత సరోజ కౌసల్య సరిత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైఫల్యాలు దృష్టి మరల్చటానికి దేవుడి పేర ఎత్తులు

**కారేపల్లి,ఫిబ్రవరి 1,, ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వ వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మరల్చటానికి మోడీ ప్రభుత్వం దేవుడు, మతం పేర కుయుక్తులు పన్నుతుందని రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్య వేదిక (సంయుక్త కిసాన్ మోర్చా) నాయకులు విమర్శించారు. కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16 జరుగుతున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ జయప్రదం కోసం గురువారం కారేపల్లి భాగం రామనర్సయ్య భవన్‌లో కే. నరేంద్ర, గుగులోత్ తేజానాయక్ అధ్యక్షతన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి వై. ప్రకాష్ లు మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలు, దేశ



సహజవనరులను మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు దారాదత్తం చేస్తుందన్నారు. ఉద్యోగులు కష్టార్జితమైన పీఎఫ్, పెన్షన్ నిధులను షేర్ మార్కెట్‌కు తరలించి కార్పొరేట్ల వాటాల రేట్లు పెంచుతుందని విమర్శించారు. కార్పొరేట్ల వాటాల దోస్తులకు సింగరేణి సంస్థను వేలం వేయటానికి, ఎల్ఐసీలో వాటాలు అమ్మేందుకు, బ్యాంకులను దివాళా తీయించేందుకే పీఎం మోడీ పదవీని దుర్వినియోగం చేస్తున్నాడన్నారు. మోడీ చేసిన ఘనతలు ఉపాధి హామీ పథకం నిర్వర్యం, కార్మిక చట్టాల రద్దు, రైతాంగానికి స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలుకు నోచుకోక పోవటం అని ఎద్దేవా చేశారు. ప్రజావ్యతిరేక విధానాలకు నిరసగా ఫిబ్రవరి 16న జరుగు దేశవ్యాప్త సమ్మెలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కార్యదర్శి వజ్జా రామారావు, సీఐటీయు నాయకులు శనగ రాంబాబు, ఆరెల్లి శ్రీరాములు, సారయ్య, బోళ్ల కొమరయ్య, యాదగిరి, మంగతాయి, కమల, కళ్యాణి, యాదగిరి, ఏఐటీయూసీ నాయకులు బావుసింగ్, ఐఎఫ్‌టీయు నాయకులు బీ. వీరు, సక్రు, రైతుకూలీ సంఘం నాయకులు కోమల్, రావూరి నాగేశ్వరరావు, పులకాని సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించుకోవాలి

**కారేపల్లి, ఫిబ్రవరి 1,, ప్రభాతవార్త :**

సింగరేణి మండలం కారేపల్లి క్రాస్ రోడ్ వద్ద గురువారం మధ్యాహ్నం 4 గంటలకు అదనపు కలెక్టర్ బి సత్య ప్రసాద్, కారేపల్లి క్రాస్ రోడ్డు విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కారేపల్లి క్రాస్ రోడ్ కి వచ్చి రోడ్ సైడ్ రోడ్ ఇరువైపులా ఉన్న ఆక్రమణల గురించి విచారణ జరిపినారు వారి తోపాటు, తహశీల్దార్, ఆర్ అండ్ బి శాఖ డియుపిటి ఇఇ వసిబ్బంది హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాటాడ్తుతూ ఆక్రమణ తొలగింపు నిమిత్తం రెవిన్యూ శాఖ సంయుక్తంగా కవిచరణ జరిపి



ఎవరైతే రోడ్డు పరిధిలో ఉన్న వారికి వారంతట వారే ఖాళా చేయాలని ఆదేశించడం జరిగింది సదర్ ప్రజలందరూ ఎవరు ఆక్రమణ లో అయితే ఉందో వారందరూ స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించి మాకు తెలియ పరచవలసిందిగా



కోరారు మన మండల పరిధిలో ఉన్న విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ లోని కారేపల్లి క్రాస్ రోడ్డు ఇరువైపులా ఆక్రమణలు ఉండడం వల్ల ప్రజలకు చాలా అసౌకర్యం మరియు యాక్సిడెంట్లు అవ్వడానికి కూడా అవకాశం ఉన్నది ఈ విషయమే పోలీస్ శాఖ పలుమార్లు హెచ్చరించారు. రెండు రోజుల్లోగా ఆక్రమణలు ఖాళీ చేసి మాకు తెలియజేయవలసిందిగా తాసిల్దార్ కోరారు.

## లింకు రోడ్డు పనులు వేగవంతం చేయండి

**వైరా, ఫిబ్రవరి01,ప్రభాతవార్త:**

మునలిమడుగు ముంపు ప్రాంత ప్రజలకు సేఫ్టీ రహదారి పనులను వేగవంతం చేయాలని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ ఆర్అండ్‌బి డిఈతో మాట్లాడారు. వైరా ప్రాజెక్ట్ క్రింత గ్రామమైన మునలిమడుగు ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వరద ముంపుకు గురవుతుంది. గ్రామం నుండి ప్రజలు బయటికి రావడానికి అనేక అవస్థలు పడుతున్నారని, వరదలు సమయంలో వైరా మెరక ప్రాంతానికి చేరుకోవడానికి వీలుగా సుమారు 2 కిలోమీటర్లు దూరం ఉన్నటువంటి ఊర కాల్వ రోడ్డుని పరిశీలించి పనులను త్వరగా ప్రారంభించామని ఆదేశించారు. ఎన్నో ఏళ్లుగా గ్రామ ప్రజల కల నెరవేరుతున్నందుకు గ్రామ



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి





**కారేపల్లి,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**

పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించే క్రమంలో ఉపాధ్యాయులు కృషి చేయాలని గిరిజన డిప్యూటీ డైరెక్టర్ ఎస్ విజయలక్ష్మి అన్నారు సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాల గురువారం దర్శించారు పాఠశాల ఆవరణ మరుగుదొడ్డ వంటశాల విద్యార్థులకు వండిన పదార్థాలు డైనింగ్ హాల్ క్రీడా స్థలాన్ని పరిశీలించారు తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు పాఠశాల నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రధానోపాధ్యాయులు నామా నాయక్‌ను అభినందించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు సిడి గ్రేడింగ్ గల విద్యార్థులపై ప్రత్యేక దృష్టిని సారించి వారికి ఏ గ్రేడ్ లో ఉండేలా బోధన జరగాలని సూచించారు పరీక్షలు సమీపిస్తున్న సమయంలో విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు విద్యార్థులకు తెలుగులో రాయడ చదవడం గణితంలో చతుర్ధ ప్రక్రియలు నేర్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు 100 రోజుల లార్డ్ ప్రోగ్రామ్ ను అమలు చేసి చదవడం రాయడం నేర్పించాలని కోరారు. అనంతరం ఉసిరికాయలపల్లి సెంటర్లోని టేకుల తండా బాలు నగర్ తండా సాంమ్య తండా పాఠశాలలను ప్రధానోపాధ్యాయులు నామ నాయకులతో కలిసి సందర్శించారు.

## ఎమ్మెల్యే పరామర్శ



**కొణిజర్ల, ఫిబ్రవరి01,ప్రభాతవార్త:**

మండల పరిధిలో గల పెద్దగోపతి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు 98 సంవత్సరాల వృద్ధాప్యంలో ఉన్న ఎల్నాటి వెంకటప్పయ్యను వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ గురువారం పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ కొణిజర్ల మండల అధ్యక్షులు వడ్డే నారాయణరావు, తెలుగుదేశం పార్టీ కొణిజర్ల మండల అధ్యక్షులు తాతా సుధాకర్‌రావు, లక్ష్మణ్, భరత్, రచ్చ సత్యం, హనుమాన్, నగేష్, మస్తాన్, నర్సింహారావు తదితరులు ఉన్నారు.

## దీపాదాస్ మున్షిని కలిసిన కట్ల

**వైరా, ఫిబ్రవరి01,ప్రభాతవార్త:**



దీపాదాస్ మున్షిని టిపిసిసి కార్యదర్శి క్యాంపెయిన్ కమిటీ కోకన్వీనర్ కట్ల రంగారావు వైరా హైదరాబాద్‌లో కేంద్ర మాజీ మంత్రి మంత్రి రేణుకాచౌదరి నివాసంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దీపాదాస్ మున్షిని మర్యాదపూర్వకంగా కలిసి వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి గురించి వివరించడం జరిగింది. దీపాదాస్ మున్షిని శాలువాతో సత్కరించడం జరిగింది. దీపాదాస్ మున్షిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, కట్ల నాగరాజు, దారావత్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి కుటుంబానికి భీమా ఉండాలి

**బాధిత కుటుంబానికి రూ. 20 లక్షలు**

**చెక్కు అందజేత: ఎస్‌బిఐ మేనేజర్ వేణు**

*సత్తుపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:*

ప్రతి నిత్యం మనిషి ఎదో ఒక పనిపై బయటికి వెళ్లి తిరిగి వస్తాడో రాడో తెలియని ప్రస్తుత కాలంలో ప్రతి కుటుంబానికి చిన్న భీమా అక్కరకు వస్తుందని సత్తుపల్లి ఎస్‌బిఐ మేనేజర్ భైరి వేణు అన్నారు. గురువారం

చెక్కు అందజేసే కార్యక్రమంలో భాగంగా మేనేజర్ వేణు మాట్లాడుతూ మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చెందిన చెప్పాల వెంకన్న రూ. 1000 ఇన్సూరెన్స్ కట్టడం జరిగిందని గత నవంబర్ నెలలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని వెంకన్న నామినిగా సోమరాజు అనే వ్యక్తిని పెట్టడం జరిగిందని అట్టి నగదు రూ. 20,00,000ల చెక్కును సోమరాజుకు అందజేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా మండల పరిధిలోని



తుమ్మూరు గ్రామానికి చెందిన వేల్పుల ప్రసాద్ పొలంలో పని చేస్తుండగా పాము కాటుకు గరైయ్యాడని ప్రసాద్ రూ. 500 ఇన్సూరెన్స్ చేసి ఉన్నాడని, అతని మృతికి భీమా పథకం ద్వారా రూ. 10 లక్షలు వచ్చాయని, ప్రసాద్ భార్యను నామినిగా పెట్టాడని అట్టి నగదును భార్య ధనలక్ష్మీకి అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ చిన్న భీమాలతో ఈ రోజు ఆ రెండు కుటుంబాలు రోడ్డన పడకుండా ఉన్నాయని ఆయన వివరించారు. ఇటువంటి భీమాలను ప్రతి కుటుంబం చేసుకొని ధైర్యంగా ఉండొచ్చని మేనేజర్ వేణు అన్నారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ ఆఫీసర్ రాజా, చంద్రమోహన్, సిఎస్‌పి స్టాఫ్ చల్లగుండ్ల వాసంతి, జక్కుల కుమారి తదితరులున్నారు.

**ప్రజల మన్ననలు పొందినప్పుడే పాలకవర్గానికి గుర్తింపు**

## - ఐదేళ్ళపాటు సమర్ధవంతంగా పనిచేసిన పాలకవర్గానికి ఎమ్మెల్యే ప్రశంసలు

*తల్లాడ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త*

ప్రజలు ప్రజాప్రతినిధులకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రజల్లో గుర్తింపు ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్





మట్టా రాగమయి అన్నారు. గురువారం తల్లాడ పంచాయితీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, పాలవకర్గాన్ని సన్మానించారు. అంతకు ముందు పంచాయితీ ఆధ్వర్యంలో ట్రాక్టర్ షెడ్డు, స్టోర్ రూమ్ గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేళ్ళ పాటు



పాలించడం కోసం ఓటర్లు అవకాశం ఇస్తారని, ఈ అవకాశాన్ని అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందించినప్పుడే ప్రజల్లో ప్రజాప్రతినిధుల పట్ల గుర్తింపు లభిస్తుందని, ప్రతి ఒక్కరు కూడా రాజకీయాలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పాలకవర్గాన్ని ఎమ్మెల్యే సన్మానించగా, పాలకవర్గం కూడా ఎమ్మెల్యేను సన్మానించి మాకు మీరు.. మీకు మేము.. అన్నట్లు కొనసాగించారు. ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి మాట్లాడుతూ ఈ పాలకవర్గం ప్రమాణ స్వీకారం నాటి నుంచి వీడ్కోలు పలికేంత వరకు అన్ని తానై చూశానని అన్నారు. ఎస్సై బి. కొండల్‌రావు మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల పదవీ కాలం ముగిశాక సన్మానించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం మంచి పరిణామమని కొనియాడారు. అనంతరం పాలకవర్గాన్ని నాయకులు దగ్గుల రఘుపతిరెడ్డి, దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, వడ్డే రామారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, పెద్ద తండా కార్యదర్శి వై. సువర్ణ ఉమ, తాళ్ళ జోసెఫ్, వేమిశెట్టి నాగన్న, ఎంపిటిసి వేమిరెడ్డి సీతారావమ్మ, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీను, మారెళ్ళ మల్లిఖార్జునరావు, షేక్ ఈసుబ్, దగ్గుల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



*పెనుబల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

ఫిబ్రవరి 16వ తేదీన జరగబోయే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియూ రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు పిలుపునిచ్చారు. గురువారం లంకపల్లి పిఆర్ ఫంక్షన్‌హాల్‌లో గుడిమెట్ల బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన లంకపల్లి ఏరియా భవన నిర్మాణ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో చలమాల మాట్లాడుతూ రైతులు, వ్యవసాయ కార్మికులకు వ్యతిరేక చట్టాలు రూపొందిస్తూ ప్రజా కార్మిక పాలనను అవలంబిస్తున్న నరేంద్రమోడిను గద్దె దింపాలని, కార్మికులు, కర్షకులు ఐక్యంగా ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులందరికీ గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి నాగమణి, ఎస్‌కె. చిన్న రాజి, హరి, జి. వెంకటేశ్వరరావు, ఒరుగంటి ప్రసాద్, ఎస్‌కె. మస్తాన్, నాగేశ్వరరావు, కండే సత్యం, పోతిని సత్యనారాయణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం ఇళ్ళను దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారు



*పెనుబల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

మండల పరిధిలోని ఏరుగట్ల గ్రామానికి చెందిన కొందరు ఎస్సీ, ఎస్టీ, బిసి కులాలకు చెందిన గ్రామస్థులు గ్రామంలో కొత్తగా నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ళను దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారంటూ గురువారం పెనుబల్లి ఎంఆర్వో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. గ్రామంలో 2018వ సంవత్సరంలో మంజూరు చేసిన డబుల్ బెడ్రూం ఇళ్ళు దాదాపుగా పూర్తయ్యాయని, ఆ ఇళ్లలో కొంత మంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మైలవరంకు చెందిన వారు దౌర్జన్యంగా డబుల్ బెడ్రూం ఇళ్ళ తాళాలు పగలగొట్టి ఆక్రమించుకున్నారని వారిపై చర్యలు తీసుకుని, అర్హులైన నిరుపేదలకు ఇప్పించాలని వినతిపత్రంలో కోరారు.

## జీఓ 81 ప్రకారం ఉద్యోగాలివ్వాలి

*తల్లాడ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త*



వయసు పైబడిన వీఆర్ఏ వారసులకు జీఓ 81 ప్రకారం ఉద్యోగ నియామకాల ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ తల్లాడ మండలంలో 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏలు గురువారం తహశీల్దార్ వి. రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. రెవెన్యూ శాఖలో గత 40 ఏళ్ళకు పైబడి విధులు నిర్వహిస్తున్నామని, వారసులకు ఉద్యోగాలకు సంబంధించి ప్రభుత్వం ఆరు నెలల క్రితమే జీఓ 81 విడుదల చేసిందని ఆ జీవో ప్రకారం ఉద్యోగాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ వారసులు షేక్ మొహిద్దీన్, అమర్లపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంగం బంజర్ వాసికి స్టాఫ్ నర్స్ ఉద్యోగం

*తల్లాడ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త*



మండల పరిధిలోని రంగం బంజర్ గ్రామానికి చెందిన ధర్మసోత్ మౌనిక స్టాఫ్ నర్సుగా ఉద్యోగం పొంది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా హైద్రాబాద్‌లో నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్ననాటి నుండి కష్టపడి చదివిన తాను ఖమ్మం మమత మెడికల్ కాలేజీలో విద్యనభ్యసించి తన తల్లిదండ్రుల సహకారంతో మరియు కొత్తగూడెంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న తన భర్త గడకొట్టి అంజి ప్రోత్సాహంతో ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనకల్లు, రంగం బంజర గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



*కల్లూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

విద్యార్ధులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. కల్లూరు పట్టణ పరిధిలోని విద్యానగర్‌లో సిఎస్ఐ చర్చి గ్రౌండ్‌లో అంబేద్కర్ నగర్ యూత్ ఆధ్వర్యంలో ఆంధ్రా, తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని ముందుగా డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి



వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు, కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు అశోక్ చక్రవర్తి, తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడిఓ బి. రవికుమార్, సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ షాకీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్‌రావు, లక్కినేని కృష్ణ, బాగం ప్రభాకర్ చౌదరి, పాపబత్తిని నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# 4న జరిగే టిఎస్‌యుటిఎఫ్ జిల్లా సమావేశంను జయప్రదం చేయండి



నేలకొండపల్లి, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త): అపరిష్కృతంగా ఉన్న విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జివి నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేసారు. ఆయా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 4వ తేదీన నేలకొండపల్లి నందు టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు నిర్వహించనున్నట్లు వారు చెప్పారు. గురువారం నేలకొండపల్లి లోని శ్రీసీతారామ ఫంక్షన్‌హాల్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. టిఎస్‌యుటిఎఫ్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం సందర్భంగా మధ్యాహ్నం నేలకొండపల్లి గ్రామం నందు ఉపాధ్యాయుల మహాప్రదర్శన నిర్వహించనున్నట్లు వారు చెప్పారు. శ్రీసీతారామ ఫంక్షన్‌హాల్ నందు జరిగే సంఘం జిల్లా మహసభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి, డిఈవో సోమశేఖర్‌శర్మ, సంఘం రాష్ట్ర నాయకులు చావా దుర్గభవానీ, బండి నర్సింహారావు తదితరులు హాజరౌతారని వారు చెప్పారు. గత ప్రభుత్వ హయంలో విద్యారంగ, ఉపాధ్యా సమస్యలు నిరాదరణకు గురైనాయని వారు చెప్పారు. ఈ జిల్లా స్థాయి సమావేశాలలో విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తగిన కార్యాచరణ రూపొందిస్తామని వారు చెప్పారు. టిఎస్‌యుటిఎఫ్ సంఘం జిల్లా సమావేశాలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో షేక్.రంజాన్, జిల్లా కార్యదర్శి పి.సురేష్, షేక్.ఉద్దండ్‌షరీఫ్, జిల్లా కమిటీ సభ్యులు నవాబ్‌సాహెబ్, అయినాల గోవిందరావు, తొర్తి గురవయ్య, రావెళ్ల అరవింద్‌కుమార్, నాగార్జున, విజయకుమార్, మంగేశ్వరీ, కవిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.




## సీనియర్ జర్నలిస్టు రామదాసుకు మాతృవియోగం




నేలకొండపల్లి, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త): సీనియర్ జర్నలిస్టు మారేపల్లి రామదాసు మాతృవియోగంకు గురైనారు. మారేపల్లి రామదాసు మాతృమూర్తి మారేపల్లి పెద్దపుల్లమ్మ (89) గురువారం మండ్రాజుపల్లి గ్రామంలోని స్వగృహం నందు మృతి చెందారు. మృతురాలుకు కుమారులు, కుమార్తెలు ఉన్నారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే మృతురాలు పెద్దపుల్లమ్మ భౌతికాయంను పలువురు దళిత సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, జర్నలిస్టులు సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలు కుటంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.

## సర్పంచ్ వరలక్ష్మీ దంపతులకు సన్మానం



ముదిగొండ,ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త): ముదిగొండ మండలం కమలాపురంలో సర్పంచ్ పదవికాలం ముగిసిన సందర్బంగా స్పంచ్ వల్లూరి వరలక్ష్మీ దంపతులను సన్మానించిన తహశీల్దార్ రామారావు, ఎస్సై నరేష్, ఎంపీడీవో అశోక్‌కుమార్, వైద్యాధికారి ధర్మేందర్, ఎంపీవో సూర్యనారాయణలు గ్రామంలో అంగన్వాడీ, పల్లె దవఖాన పహరీతోపాటు, గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎంపీటీసీ దేవరపల్లి ఆదినారాయణరెడ్డి, సర్పంచ్ వరలక్ష్మీ కార్యక్రమంలో పాల్గొన్న సొసైటి డైరెక్టర్ వనం ప్రదీప్, ఉప సర్పంచ్ ఆవాసాన్ని వెంకన్న, వనం నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రా నుంచి అక్రమంగా ఇసుక తరలింపు



ముదిగొండ,ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త): ముదిగొండ మండలం సువర్ణపురం వద్ద ఆంధ్రా నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 3ఇసుక లారీలు, 3ట్రాక్టర్లను ముదిగొండ ఎస్సై గజ్జెల నరేష్ గురువారం పట్టుకుని కేసు నమోదు చేశారు.

## టేకులతండా పాఠశాల భేష్

కామేపల్లి,ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త): 



కామేపల్లి మండలం టేకులతండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల భేష్ అని ఖమ్మం ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ ఎన్ విజయలక్ష్మీ గురువారం కొనియాడారు. ఉసిరికాయలపల్లి పే సెంటర్ ప్రధానోపాధ్యాయులు బి నామ, డిడి విజయలక్ష్మీలు పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి ఉపాధ్యాయుల పనితీరు, రిజిస్టర్ల నిర్వహణ, మూత్రశాలలు, క్లీన్ అండ్ గ్రీన్, విద్యార్థుల ప్రతిభను తరగతుల వారీగా పరిశీలించారు. తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానం, ఆంగ్లం, జనరల్ నాలెడ్జ్ నుండి పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టి విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. అనంతరం గిరిజన ప్రాథమిక పాఠశాలలు అన్ని టేకులతండా పాఠశాలగా తీర్చిదిద్దబడాలని కోరారు. పాఠశాల ఆవరణలో అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి ఉపాధ్యాయుల పనితీరును సైతం మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సపావత్ కిషన్, అంగన్వాడీలు భారతి, ప్రమీల, దేవి తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ




వైరా, ఫిబ్రవరి01,(ప్రభాతవార్త): లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన లయన్స్‌క్లబ్ వైరా కార్యదర్శి అబ్బూరి రమేష్ సహకారంతో పది రోజులకు సరిపడా వివిధ రకాలైన స్నాక్స్ పండ్లు వైరా మున్సిపాలిటీ పరిధిలోని పల్లిపాడు ఉన్నత పాఠశాలకు అందించడం చాలా ఆనందదాయకమని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ అన్నారు. పాఠశాలలో ఆకస్మిక తనిఖీల్లో భాగంగా ఆయన విచ్చేసి లయన్స్‌క్లబ్ వైరా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అబ్బూరి రమేష్, చింతోజు నాగేశ్వరరావు, కట్ల సురేష్, తాడికొండ రాము, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.సుజాత, ఆర్.శ్రీనివాసరావు, ఆర్.అచ్యుత్, తెనాలి శివ, ఎండి.గుల్జార్‌బేగం, ఎండి.అజీమ్, జిల్లా విద్యాశాఖ అధికారి ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి: జవ్వాజి నాగరాజు

వైరా, ఫిబ్రవరి01,(ప్రభాతవార్త): 



ఈ నెల3న ఖమ్మంలో సర్దార్ పటేల్ స్టేడియంలో ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద జరిగే మెగా జాబ్‌మేళధాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని యువజన కాంగ్రెస్ నాయకులు జవ్వాజి నాగరాజు అన్నారు. గురువారం వైరాలో జవ్వాజి నాగరాజు మాట్లాడుతూ ఈ జాబ్‌మేళాలో 65 మెగా కంపెనీల నుంచి 5000 పైగా ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరగనున్నాయని, 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాలలోపు వారు ప్రతిఒక్క నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని, ఉదయం 10గంటల నుండి ఈ జాబ్‌మేళా జరుగుతుందని ఆయన తెలిపారు. పదో తరగతి, ఇంటర్, ఫార్మసీ, ఎంబిఏ, ఎంసిఏ, ఎంఎస్‌సి, పోస్ట్ గ్రాడ్యుయేషన్, డిప్లమా, హోటల్ మేనేజ్‌మెంట్, బిఫార్మసీ, ఎంఫార్మసీ, డిగ్రీ, బిటెక్, ఎంటెక్, ఇతర పై చదువులు చదివిన నిరుద్యోగ యువత ఈ జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని జవ్వాజి నాగరాజు తెలిపారు.

## చిరంజీవలను ఆశీర్వదించిన మల్లిబాబు యాదవ్

కామేపల్లి, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త): రేపల్లెవాడతండాకు చెందిన బానోత్ మందు సువార్త దంపతుల కుమార్తె సలోమి, నిష్మశ్రీల స్తుతి కూడిక, చెవులు కుట్టు వేడుకలో డీసీసీబీ డైరెక్టర్, కా మేపల్లి మాజీ జడ్పీటీసీ మేకలమల్లిబాబు యాదవ్ గురువారం పాల్గొని చిరంజీవులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అక్కడకు చేరిన కొంత మంది కాంగ్రెస్ పార్టీ అభిమానులు, సానుభూతిపరులు మల్లిబాబుని ఉద్దేశించి సుదీర్ఘకాలంగాప్రత్యక్ష రాజకీయాల్లో అనుభవం ఉన్న మీకు డీసీసీబీ చైర్మన్‌గా తప్పక అవకాశం ఇవ్వాల్సిందేనని తెలపగా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆశీర్వదిస్తే ఏ పదవైనా తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రేపోగు దేవరాజ్, ఎంపీటీసీ గుగులోత్ గబ్రునాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, దేగల ఉపేందర్, వీరన్న లాలునాయక్, గుగులోతు శ్రీను, తేజావత్ రాందాస్, తేజావత్ రవి, తేజావత్ రమేష్, బానోత్ శ్రీను, గుగులోత్ శ్రీను, బానోత్ వీరన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇజిఎస్ పనులను పరిశీలించిన ట్రైనీకలక్టర్



నేలకొండపల్లి, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త): కొరట్లగూడెం, చెన్నారం, నేలకొండపల్లి, పైనంపల్లి గ్రామాలలో గురువారం ట్రైనీకలక్టర్ మయాంసింగ్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగాఆయా గ్రామాలలో ఇజిఎస్ పనులను ఆయన పరిశీలించారు. మస్టర్ రికార్డులను తనిఖీ చేసారు. ఉపాధికూలీలు పని చేస్తున్న ప్రదేశాలను ఆయన ప్రత్యక్షంగా చూసారు. కూలీల వివరాలు, పేమెంట్లను అడిగి తెలుసుకున్నారు. నర్సరీలను, గొర్రెల షెడ్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇజిఎస్ ఏపిడి వెంకటరాజు, నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపి అభ్యర్థిగా మల్లు నందిని దరఖాస్తు



వైరా, ఫిబ్రవరి01,(ప్రభాతవార్త): ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయాలని మల్లు నందిని మధ్యాహ్నం 12.09 గంటలకు గురువారం హైదరాబాద్ గాంధీ భవనంలో దరఖాస్తును వారి తరపున ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైరా, కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, వడ్డే నారాయణరావు, ఖమ్మం ఎస్సీ జిల్లా అధ్యక్షులు బొందయ్య, జిల్లా నాయకులు నూతి సత్యనారాయణ తదితరులు చేతుల మీదుగా దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనరేట్‌లో ఆపరేటర్‌ల సమావేశం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

కమిషనర్ గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్‌ఐల, బిల్ కలెక్టర్, సిస్టమ్ ఆపరేటర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో 58 జీవో సంబంధించి ఇల్లు ఉండి ఇంటి నెంబర్‌లేని వారికి ఇంటి నెంబర్ కల్పించడం, ఇంటి నెంబర్ ఉండి ఇంటి పన్ను కట్టని వారిని ఇంటి పన్ను వసూలు చేయడం, అంతె 58 జీవో కింద ఎవరెవరు అప్లై చేశారు అనేది ఎంక్వయిరీ చేయమని చెప్పడం జరిగింది. ఇవన్నీ చేయడానికి స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసి ఆ టీమ్స్‌కి ఇద్దరు ఆర్‌ఐని టీం లీడర్స్‌గా



నియమించడం జరిగింది. ఆ టీం లీడర్స్‌కి ఒక్కొక్క ఆర్‌ఐకి మూడు టీం చొప్పున టీమ్స్ ఇవ్వడం జరిగింది. ఈ టీమ్స్‌కి ఒక్కొక్క సిస్టం ఆపరేటర్స్‌ని కూడా అటాచ్ చేయడం జరిగింది.



ఈ స్పెషల్ డ్రైవ్‌లో మొత్తం 24 మంది ఉద్యోగస్తులు పనిచేయడం జరుగుతుందని తెలిపారు. అంతే ఇంటి పన్ను ఎలా విధించాలనే దానిమీద ఈ స్పెషల్ టీంకి ప్రొజెక్టర్ ద్వారా స్వయంగా కమిషనర్ అవగాహన కల్పించారు.

## అక్రమ ఇసుకపై ఉక్కుపాదం

### - 5 ట్రాక్టర్లు, ఒక జేసీబీని పట్టుకున్న టూటౌన్ పోలీసులు

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:

సమీప వాగుల నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుకపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. కొత్తగూడెం టూటౌన్ పరిధిలోని గరీబ్‌పేట సమీపంలో అక్రమంగా తరలిస్తున్న 5 ట్రాక్టర్లు, ఒక జేసీబీని పట్టుకున్నారు. అక్కడి వారే తమ సొంత ట్రాక్టర్లతో ఇసుక రవాణా చేస్తున్నట్లు తెలుస్తోంది. పట్టుకున్న ట్రాక్టర్లు, జేసీబీని తహసీల్దార్ కార్యాలయాన్ని తరలించనున్నారు. అయితే ఈ విషయంపై ఇంకా కేసు నమోదు కాలేదు.

## భారీ ఎత్తున గంజాయిని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

### 250 కేజీల గంజాయి ఉన్నట్లు సమాచారం

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:

అక్రమంగా తరలిస్తున్న గంజాయిని జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. చింతూరు వైపు నుంచి ఇన్నోవాకారులో గంజాయి తరలిస్తున్నారని సమాచారం రావడంతో జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇల్లెందు క్రాస్‌రోడ్ వద్ద గస్తీ కాశారు. పసిగట్టిన డ్రైవర్ కారు వేగాన్ని పెంచి తప్పించుకునేందుకు ప్రయత్నించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి కారును వెంబడించి గణేష్ టెంపుల్ సూపర్‌బజార్ ఏరియాలో అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వారి వద్ద నుంచి 250 కేజీల గంజాయిని పట్టుకున్నారు.

# ఆదివాసీల సాంప్రదాయాలపై పరిశోధన

భద్రాచలం ప్రభాతవార్త:

ఐటీడీఏ భద్రాచలం ఏజెన్సీ ఏరియా పరిధిలోని ఆదివాసీ గిరిజన కుటుంబాల ఆచార వ్యవహారాలు, సాంస్కృతికక సాంప్రదాయాలు అంతరించిపోకుండా నేటి తరానికి నేర్పిస్తూ ఆదివాసీ గిరిజనులు మంచి ప్రవర్తనతో జీవిస్తున్నారని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పరిశోధన సంస్థ, అంతరో పాలాజికల్, సర్వే ఆఫ్ ఇండియా సభ్యులకు తెలిపారు. గురువారం తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామాలలో నివసిస్తున్న ఆదివాసీ గిరిజనులపై కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పరిశోధనా సంస్థ, అంతరోపాలాజికల్, సర్వే ఆఫ్ ఇండియా సాంస్కృతిక శాఖ బృందం వారు తన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. గిరిజన కుటుంబాల ఆచార వ్యవహారాలు, సాంస్కృతిక సాంప్రదాయాల గురించి సర్వే చేయడానికి వచ్చిన బృందం సభ్యులకు ఆయన అభినందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీ గిరిజన కుటుంబాల సంక్షేమం కొరకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు నిరుపేదలైన ప్రతి గిరిజన కుటుంబానికి చేరే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, అలాగే నిరుపేదలపై గిరిజన కుటుంబాలకు వైద్య చికిత్సల కొరకు గానీ, స్వయం ఉపాధితో జీవించడానికి నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకులకు ఆర్థిక వేసులుబాటు కల్పించడంతో పాటు, నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకులకు ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు కల్పించడం కొరకు వృత్తి శిక్షణలు ఇప్పించడం, గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల కళాశాలలు, గురుకుల పాఠశాలలు, అధునాతన హంగులతో నిర్మాణం చేపట్టి నిష్ణాతులైన



ఉపాధ్యాయులను నియమించి, వారి విద్యాభివృద్ధికి చక్కటి మెనూతోపాటు అన్ని వసతి సౌకర్యాలు కల్పించడం జరిగిందని, మారుమూల గిరిజన గ్రామాలలో నివసించే గిరిజనులు అటవీ ఫలాలు సేకరణ, మధ్య దళారులు దోచుకోకుండా నేరుగా జీసీసీకి విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నామని, పేద గిరిజన రైతుల సంక్షేమం కొరకు కరెంటు, మోటార్లు, బోరు బావులు ఇప్పించడం జరిగిందని, నిరుపేదలపై గిరిజనులు చేపల వృత్తి ద్వారా జీవనోపాధి పొందుతున్న గిరిజనులకు సొసైటీలు ఏర్పాటు చేసి, వారికి సబ్సిడీపై చేపల వృత్తికి సంబంధించిన సామాన్లు, అమ్ముకోవడానికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి ఆదివాసీ గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాలు మధ్య దళారుల ప్రమేయం లేకుండా నేరుగా వారికే చెందే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటూ గిరిజన సంక్షేమానికి పాటుపడుతున్నామని ఆయన బృందం సభ్యులకు తెలిపారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పరిశోధన సంస్థ, అంతరోపాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఇన్వెస్టిగేట్ కార్యాలయం, జగదల్పూర్ అధికారి డాక్టర్ పి.ఎస్ రంగసాదు, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామాలలో నివసిస్తున్న, గిరిజన ప్రజలపై పలు అంశాలపై పరిశోధన చేయటం జరిగిందని, 17 జనవరి 2024 నుండి 31 జనవరి 2024 వరకు మొత్తం 12 గ్రామాలు పర్యటించమని, ఈ గ్రామాలలో నివసిస్తున్న ప్రజల యొక్క ఆచార్య వ్యవహారాలు, వారి యొక్క భాష, వైవిధ్యాల గురించి, వారి కట్టుబాట్లు, ఆచారాలు, సాంప్రదాయాలు, సరిహద్దు అవతల నివసిస్తున్నటువంటి రాష్ట్రాల ప్రజలతో సంబంధం బాంధవ్యాలు పిల్లలు వండుగలకు సంబంధించిన సమాచారం గ్రామస్తుల నుండి సర్పంచులు, పూజారులు, పటేళ్ళు, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయుల సహకారంతో చాలా దిగ్విజయంగా సర్వే చేశామని,

ఈ సర్వేకు ఐటీడీఏ భద్రాచలం అధికారులు ముఖ్యంగా ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, జీసీడీఓ అలివేలు మంగతాయారు, కె.వీరస్వామి సహాయ సహకారాలు ఎనలేనివని, ఇక్కడ సర్వే చేసిన ప్రతి అంశం మా రాష్ట్రంలోని గిరిజనులకు తెలియజేసి సాంస్కృతిక, సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు అంతరించిపోకుండా కాపాడుకోవడానికి మా వంతు సహకారం అందిస్తామని, అలాగే ఐటీడీఏ ద్వారా నిరుపేద ఆదివాసీ గిరిజన కుటుంబాలకు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి అందిస్తున్న సహకారం మహారాష్ట్రలో కూడా ప్రవేశ పెట్టడానికి కృషి చేస్తామని ఆయన పీఓకి తెలిపారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు అనుపం దత్త, రాంబాబు, మౌనిక దేవి, డాక్టర్ లికె చంద్రడోల్, ప్రాంజలి రామ్ టేకి, రిషి కొల్హన్ రైస్, కోసం రత్నాకర్పలే, సంజనేర్ బేరా పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు ద్రోహం చేసిన కేంద్ర బడ్జెట్

### - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన ఓటాన్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి చూపించిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ విభజన సందర్భంగా పొందుపర్చిన బయ్యారం ఉక్కుఫ్యాక్టరీ ఊసే లేదని పేర్కొన్నారు. వరంగల్ కోచ్ ఫ్యాక్టరీని ప్రారంభించకుండా యాకినసల్ అండ్ వీల్ అనే పరిశ్రమను స్థాపిస్తామని చెప్పి కంటి తుడుపు చర్యలకు ప్రయత్నిస్తున్నారని, వాటికి నిధులు కేటాయించలేదని అన్నారు. కాళేశ్వరానికి జాతీయ హోదా ప్రకటించలేదని, ఇప్పుడు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు కేంద్రం నిధులు ప్రకటించకపోవడంతో తెలంగాణ పట్ల కేంద్రానికి ఉన్న చిన్నచూపు స్పష్టమైందన్నారు. విద్యుత్ సవరణ చట్టం 2022 రద్దు, రుణమాఫీ తదితర అంశాలపై ఢిల్లీలో 13 నెలల పాటు ఆందోళన చేసిన రైతులకు తాత్కాలిక ఉపశమనం కల్పించి నేడు బడ్జెట్‌లో వారికి సంబంధించిన కేటాయింపు లేకపోవడం నమ్మించి మోసం చేయడమే అవుతుందని కూనంనేని అన్నారు.

## ఖమ్మం జిల్లాకు ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

### -రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డికి పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో వినతి



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం కేంద్రంగా జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలన్నా డిమాండ్‌ను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలు, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని కోరుతూ గురువారం పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డికి స్థానిక రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ.. జిల్లాకు యూనివర్సిటీ కేటాయించాలని వివిధ రూపాలలో విద్యార్థి, ప్రజాసంఘాలు ఆందోళన చేస్తున్న గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై వారు మండిపడ్డారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థలో చేసిన తప్పిదాలు చేయకుండా ఉండటంతో పాటు జిల్లా విద్యారంగం అభివృద్ధి కోసం ఖమ్మం జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేయాలని వారిని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ ఖమ్మం నాయకులు కరుణ్, ప్రసాద్, సందీప్, శ్రీను, లాల్ పాషా, రాకేష్ భరత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

16వ పేజీలో...



## ఆదివాసీల సాంప్రదాయాలపై పరిశోధన

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త
శుక్రవారం 02, ఫిబ్రవరి 2024 16 పేజీలు

# ఇక పల్లెల్లో.. ప్రత్యేక పాలన




2 లో..

కొత్తగూడెం, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:
పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం గురువారంతో ముగిసింది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహించే అవకాశం లేకపోవడంతో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో పల్లెల్లో పాలన అందించనున్నారు. సర్పంచుల పదవీకాలం ముగియగా అన్ని గ్రామపంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించారు. మండల కేంద్రాలు, మేజర్ గ్రామ పంచాయతీలకు తహశీల్దార్లు, ఎంపిడివోలు, వ్యవసాయాధికారులు, పశువైద్యాధికారులు, నాయబ్ తహశీల్దార్, ఎంపివోలను ప్రత్యేకాధికారులుగా నియమించగా మిగతా గ్రామ పంచాయతీలకు వివిధ ఇంజనీరింగ్ విభాగాల అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించారు. ప్రభుత్వ ఆదేశం మేరకు గ్రామపంచాయతీల కార్యదర్శులు బుధవారమే సర్పంచులు, ఉపసర్పంచులు డిజిటల్ కీలు స్వాధీనం చేసుకున్నారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన రికార్డులన్నింటినీ తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. ప్రత్యేకాధికారులుగా నియమితులైన వారికి శుక్రవారం ఉదయం బాధ్యతలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వం అదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఎంపిడివోలు, ఎంపివోలకు ప్రత్యేకపాలనపై ఉన్నతాధికారులు దిశా నిర్దేశం చేశారు.

**బిల్లుల పెండింగులపై ఆందోళన..**
ఐదేళ్ళ క్రితం సర్పంచులుగా గెలుపొందిన వారు మొదట్లో ఉత్సాహంగా ఉన్నప్పటికి ప్రభుత్వం సరిగ్గా నిధులు విడుదల చేయకపోవడం, చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో అనేక మంది సర్పంచులు అప్పులపాలయ్యారు. పదవీకాలం ముగిసేలోపు బిల్లులు



**గురువారంతో ముగిసిన పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం**




# కమ్యునిస్టు పార్టీతో మిత్రబంధాన్ని కొనసాగిస్తాం

ప్రభాతవార్త ఖమ్మం, ఫిబ్రవరి 01:
రాష్ట్రంలో కమ్యునిస్టు పార్టీతో మిత్రబంధాన్ని కొనసాగిస్తామని రానున్న పార్లమెంట్ అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి పనిచేస్తామని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఖమ్మం నగరంలోని జిల్లా సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లిడుతూ సిపిఐ పార్టీతో కేవలం కొత్తగూడెం శాసనసభ ఎన్నికల్లో మాత్రమే పరిమితం కాదని ముమ్ముందు పొత్తు కొనసాగుతుందన్నారు. ఈ అనుబంధం నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తు ముందుకు వెళ్తామని గత నవంబరులో జరిగిన

**అసెంబ్లీ ఎన్నికల్లో విశాల ధృక్పదంతో సహకరించారు**

**నా గెలుపులో సిపిఐ పాత్ర ప్రశంసనీయం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

16వ పేజీలో...



# మున్సిపల్ కమిషనరేట్‌లో ఆపరేటర్‌ల సమావేశం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
కమిషనర్ గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్ఐల, బిల్ కలెక్టర్, సిస్టమ్ ఆపరేటర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో 58 జీవో సంబంధించి ఇల్లు ఉండి ఇంటి నెంబర్‌లేని

## కేంద్ర బడ్జెట్ ఏ వర్గాన్నీ..
# సంతృప్తి పరచలేదు

**మొత్తం రూ.47 కోట్ల 66 లక్షల బడ్జెట్**

**నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం రాజకీయ ప్రసంగాన్ని తలపించింది**

**ఆశలు రేకెత్తించే బడ్జెట్ పెడుతారనుకుంటే, గతంలో లాగే నిరాశల్లోకి నెట్టేసే బడ్జెట్ పెట్టారు**

**ఒక్క కొత్త సంక్షేమ పథకం గురించి కూడా బడ్జెట్‌లో ప్రస్తావన చేయలేదు**

**ఇది పూర్తిగా ఎన్నికల బడ్జెట్**

**కేంద్ర మధ్యంతర బడ్జెట్‌పై ఎంపీ నామా**

ప్రభాతవార్త, ఖమ్మం:
కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రసంగం అంతా గొప్పలు చెప్పుకునే విధంగా ఉందని, బడ్జెట్ దేశంలో ఏ వర్గాన్ని కూడా సంతృప్తి పరచలేకపోయిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, ఖమ్మం ఎంపీ



2 లో..